# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 04, ఆగస్టు 2023 16 పేజీలు


## రాష్ట్రంలో బిజేపీ అధికారంలోకి వచ్చే విధంగా అడుగులు వేయాలి



2వ పేజీలో...

# వరద తాకిడికి తేరుకోని గ్రామాలు





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అధిక వర్షాలతో గ్రామాలు, పట్టణాలు, పల్లెలు అతలాకుతలం కాగ వరద నీటికి కుంటలు, చెరువులు వాగులు, కాలువలు, పొంగి పొర్లడంతో వంతెనలు, కాలువ కట్టలు తెగిపోవడంతో నేటికి మరమత్తులు పూర్తి కాలేదు. దీంతో గ్రామాలు పల్లెల మధ్య రాకపోకలు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళలేక, రైతులు వ్యవసాయ పనులు చేసుకోలేక, ప్రజలు రేషన్, నిత్యవసర సరుకులు తెచ్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2 లో..

- వరదలతో తెగిన రోడ్లు, వంతెనలు
- గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు
- వెనుగుమట్లలో పాఠశాలలకు వెళ్లని 40 మంది విద్యార్థులు
- నిత్యవసర సరుకులకై, రేషన్ సరుకులకై, ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- తాత్కలిక వంతెన లేక మృతి చెందిన రైతు
- దినదిన గండంగా కాలం రోజులు గడుపుతున్న పల్లెలు, గ్రామాల ప్రజలు

## తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను వేయించాలి



16లో...






నూతన మద్యం దుకాణాల కేటాయింపుల

# రిజర్వేషన్లు ఖరారు

- కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** 2023-25 సంవత్సరానికి నూతన మద్యం దుకాణాల కేటాయింపు కోసం రిజర్వేషన్లును ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం సమీకృత కార్యాలయంలో కలెక్టర్ చాంబర్లో నూతన మద్యం దుకాణాల కేటాయింపుల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి డ్రా ద్వారా కేటాయించారు.



2లో...

# అందరికీ అవగాహన కల్పించాలి: కలెక్టర్

- ఎల్రక్టానిక్ ఓటింగ్ యంత్రాల గురించి అందరికీ అవగాహన కల్పించాలి
- కలెక్టరేట్లోని ఈవీఎం డిమాన్స్రేషన్ కేంద్రం, మొబైల్ వాహనము తనిఖీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగం గురించి ప్రజలకు విస్తృత్తంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. గురువారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఈవీఎం డిమాన్స్రేషన్ కేంద్రంను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. రోజు ఎంతమందికి అవగాహన కల్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం మిషన్ ద్వారా ఓటును వేశారు. అనంతరం కలెక్టర్ ఆవరణలో ఉన్న మొబల్ వాహనమును పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేసి, మొబైల్ వాహనం ద్వారా ప్రతిరోజు ఎంతమందికి అవగాహన కల్పిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.




# వరద తాకిడికి తేరుకోని గ్రామాలు

మొదటి పేజి తురువాయి..

జగిత్యాలలో 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు ఏర్పడగా మొత్తం 20 మండలాలు, 5 మున్సిపాల్టీలలో మొన్న సుమారు 12 రోజులు కురిసిన అధిక వర్షానికి పట్టణ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. కాగా ఈ వర్షం అధికంగా కొట్టడంతో ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన నీరు లోతట్టు ప్రాంతాలకు చేరుకోని పొంగి పోర్లుకుంటు వచ్చిన వరద నీరు,చెరువులు,కుంటలు, తెగిపోయి కాలువల గుంట వాగులలో చేరుకోనగా ఆ వరద తాకిడికి కట్టలు తెగిపోవడం, వంతెనల పైన ఉన్న అప్రోచ్ రోడ్ కోట్టుకు పోవడం జరిగింది. వరద తాకిడికి నేషనల్ హైవే 63 జగిత్యాల నుండి ధర్మపురి వెళ్లే మార్గం అనంతారం రోడ్డాం పైన ఉన్న అప్రోచ్ రోడ్ కొట్టుకుపోగా రాకపోకలు నిలిచిపోగా అదే రోజు సాయంత్రం వరకు మట్టితో తాత్కాలిక రోడ్డు వేసి రాకపోకలు ప్రారంభించినారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.అంతే కాకుండా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామ సమీపం నుండి వెళ్లుచున్న వాగు పొంగిపొర్లడంతో ఇరువైపుల ఉన్న గౌడ, యాదవ, పద్మశాలి,ఎస్సీ కులస్తులు తీవ్రంగా నష్టపోయారు.అకస్మాత్తుగా వచ్చిన వరదకు వాగుకు పక్కనే నివసిస్తున్న నివాసితుల ఇండ్లలోకి వరద నీరు ప్రవేశించి ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకులు, బట్టలు, ధాన్యం, బియ్యం, తదితర వస్తువులు నీట మునిగినాయి.వరద బాదితులు తీవ్రంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెనుగుమట్ల గ్రామనికి వెళ్లి ఆయా ప్రాంతాలను పరిశీలించి బాదితులకు నిత్యవసర సరుకులు సుమారు 80 కుటుంబాలు అందజేసారు. గ్రామ పంచాయితి తరుపున ఒక రోజు వరద బాదితులకు బోజనాలు ఏర్పాటు చేసినారు. మిగత కొంత మంది వరద బాదితులకు నిత్యవసర సరుకులు ఇవ్వవలసి ఉంది. వరద బాదితులను తాత్కలికంగా రైతు వేదికలో ఉండాలని ఆదేశించారు. దింతో బాదితులు అందులో తలదాచుకున్నారు.విషయం తెలిసిన డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు.కాగా వెనుగుమట్ల వాగుపై నూతనంగా వంతెనను నిర్మిస్తున్నారు.దీంతో వంతెన ప్రక్కన తాత్కాలికంగా వాగుపై పైపులతో మట్టిరోడ్డు వేసినారు.దీంతో వెనుగుమట్ల నుండి ప్రక్కనే ఉన్న పల్లెకు పోవడానికి వ్యవసాయ పనులతో పాటు గొల్లపల్లి వెళ్లడానికి ఈ తాత్కాలిక వంతెనపై నుండి వెళ్లుతున్నారు.కాగా అధికంగా కొట్టిన వర్షాలతో,వరదనీరు ప్రవహించగా తాత్కాలికంగా వేసిన వంతెన పైపులతో సహా కొట్టుకుపోయింది.కాగా వెనుగుమట్ల వాగు అవుతల ఉండే పల్లెలో సుమారు 150 కుటుంబాల వరకు నివసిస్తున్నారు.ఈ వర్షాల కారణంగా తాత్కాలిక వంతెన తెగిపోగా 11 రోజుల నుండి రాకపోకలు స్తంభించి పోయినాయి.ఆ ప్రాంతంలో ఉండే సుమారు 300 నుండి 400 మంది వెనుగుమట్లకు రావడానికి వీలు లేకుండా పోయింది.వెనుగుమట్ల నుండి అటువైపు పల్లెకు వెళ్లకుండా ఉండటంతో రైతులు, కూలీలు, గౌడ కార్మికులకు అటువైపు తాళ్లు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆ పల్లెలో నివసించే వారు నిత్యవసర సరుకులు,రేషన్ సరుకులకై ఇతరత్ర పనులకై వెనుగుమట్లకు రావాల్సి ఉండగా,సుమారు 6 కిలో మీటర్ల దూరం బోంకూర్, శెకాల్ల నుండి తిరిగి రావాల్సి వస్తుంది.అంతే కాకుండా 35 నుండి 40 మంది విద్యార్థులు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వెనుగుమట్లలో ఉండే పాఠశాలలకు వెళ్లడం లేదు.అంతే కాకుండా ఐదు రోజుల క్రితం వెనుగుమట్ల గ్రామానికి



చెందిన జక్కుల కొమురయ్య వ్యవసాయ పనుల నిమిత్తం ఇస్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని కూలీ వ్యవసాయ పని నిమిత్తం తీసుకువచ్చి పని అనంతరం అతన్ని ద్వీచక్ర వాహనం పై ఇస్రాజ్‌పల్లి వద్ద వదలిపెట్టి తిరిగి వస్తుండగా శెకాల్ల గ్రామం సమీపంలో బస్సు ఢీకొని మృతి చెందాడు.వాగుపై తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసి వుంటే ఈ ప్రమాదం జరుగకపోవునని కోమురయ్య మృతి చెందక పోవునని గ్రామస్తులు, పలువురు పేర్కొంటున్నారు. 11 రోజుల నుండి తాత్కాలిక వంతెన నిర్మించకపోవడంతో వెనుగుమట్ల,పల్లెవాసులు,రైతులు, రైతు కూలీలు, గౌడ కార్మికులు , విద్యార్థులు 40 మందితోపాటు, గొల్లపల్లికి వెళ్లి వాహనదారులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.అంతే కాకుండా ఈ వరదలతో కొడిమ్యాల మండలం ఆరపల్లి నుండి గోపాల్‌రావుపేట మార్గల మధ్య భారీ వర్షాలతో రోడ్డు దెబ్బతినగా రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ఆయా గ్రామాల రైతులు ప్రజలు,పాఠశాల విద్యార్దులు,తీవ్ర ఇబ్బందులు ఎద్కుర్కొంటున్నారు.అలాగే వేములవాడ జగిత్యాల వెళ్లే రహదారిలో చెప్యాల గ్రామంలోని మత్తడి వద్ద రోడ్డు తెగిపోవడంతో ప్రయాణికులు ఆ ప్రాంతం గుండా వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ అధిక వరదలకు తెగిన తాత్కాలిక వంతెనలను,రోడ్లను వెంటనే బాగుచేయాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### తక్షణ చర్యలు చేపడుతాం
### వరదనీరు తగ్గిన వెంటనే తాత్కాలిక వంతెన నిర్మిస్తాం
### కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



అధికవర్షంతో తీవ్ర వరదలు రాగా వెనుగుమట్ల,పల్లె గ్రామాల మధ్య వేసిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయిన విషయం ఇప్పటికీ తెలియదని,వాగులో వరద తీవ్రత తగ్గిన వెంటనే తాత్కాలిక వంతెన నిర్మిస్తామని,అలాగే పాఠశాల విద్యార్థుల కోసం స్కూల్‌కు వెళ్లడానికి ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వెనుగుమట్ల,పల్లె రైతులు,ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో
## మండలంలో 5528 మంది పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం రోజున వియవంతంగా నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మ నాయక్ తెలిపారు. సుందరగిరి గ్రామంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు అల్బెండాజోల్ మాత్రలను పిల్లలకు వేయించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వామోధిత, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న 1నుండి 19 సంవత్సరాల వయస్సు గల 5753 పిల్లలకు గాను 5528మంది పిల్లలకు నులి పురుగుల నివారణ అల్బెండాజోల్ మాత్రలు వేయించామని ధర్మనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్,



శ్రీమూర్తి రమేష్, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, సీఆర్‌పీ ఆంజనేయులు, పల్లె దవాఖాన వైద్యులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మద్యం దుకాణాల కేటాయింపుల రిజర్వేషన్లు ఖరారు

మొదటి పేజి తురువాయి..

గురువారం సమీకృత కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో నూతన మద్యం దుకాణాల కేటాయింపుల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి డ్రా ద్వారా కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌడ కమ్యూనటికి 15శాతం ఎస్సిలకు 10శాతం దుకాణాలను కేటాయించడం జరిగిందని అన్నారు.జిల్లాలో మద్యం దుకాణాలు 48 షాపులకు రిజర్వేషనులకు 14 కేటాయించడం జరిగిందని అన్నారు. 34 దుకాణాలు జనరల్ కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ డ్రా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా ఎక్సైజ్ అధికారి సామల పంచాక్షరి,బిసి అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బిజేపీ అధికారంలోకి వచ్చే విధంగా అడుగులు వేయాలి

మొదటి పేజి తురువాయి..

- బండికు సూచించిన ప్రధాని నరేంద్ర మోడీ
- ప్రధానమంత్రి నరేంద్రమోడీని మర్యాదపూర్వకంగా కలిసిన బండి సంజయ్ కుటుంబసభ్యులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గురువారం ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. న్యూఢిల్లీలో తన కుటుంబసభ్యులతో కలిసి వెళ్లిన సంజయ్ ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం బాధ్యతలు తీసుకోనున్నారు. శనివారం ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు రానున్న బండి సంజయ్‌న్ని ఘనంగా సన్మానించేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుండి కరీంనగర్ చేరుకోనున్న సంజయ్ జిల్లా పార్టీ శ్రేణులను, తన అభిమానులను కలవనున్నారు. బండి సంజయ్‌తో నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. తెలంగాణ అధికారమే లక్ష్యంగా పని చేయాలని ఆదేశించారు. మరింత కష్టపడి ప్రజల్లో ఉంటూ పార్టీని పటిష్టం చేసే దివగా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు పార్టీ బలోపేతం కోసం శ్రమించిన తీరును అభినందించిన ప్రధాని మోడీ ఎన్నికల వరకు పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక భూమిక పోషించాలన్నారు. అనంతరం సంజయ్ కుమారులు ఏం చదువుతున్నారని, కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## అందరికీ అవగాహన కల్పించాలి: కలెక్టర్

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి ప్రజలందరికీ అవగాహన కలిపించాలన్నారు. ప్రజలకు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్ గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు డిమాన్స్‌ష‌న్ కేంద్రాలను, మొబైల్ వాహనాల్లో ఏర్పాటు చేసిన ఈవీఎంలను సందర్శించి ఓటింగ్, ఓటింగ్ పరికరాల గురించి తెలుసుకోవాలన్నారు. కలెక్టర్ అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ప్రఫుల్ దేశాయ్, డిటిఓ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట
## నూతన తహసీల్దార్‌గా గట్ల రమేష్ బాబు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట నూతన తహసీల్దార్‌గా గట్ల రమేష్ బాబు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన కె.సురేఖ సిద్ధిపేట జిల్లాలోని కోహెడ మండలానికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కి సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు రెవెన్యూ పరంగా తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోగలరని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ వరలక్ష్మి, గిరిధవర్ రవి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ శశి, కంప్యూటర్ ఆపరేటర్ దేవేందర్, వీఆర్‌ఏలు పంజాల జనార్ధన్, భైరుమల్ల తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. టియూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిబూడబ్ల్యుజే(ఐజేయూ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు సీఎం కేసీఆర్ కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైనదని అనేక సార్లు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను ప్రశంసించారని,ఉద్యమ నేతగా,ఆ తర్వాత ముఖ్యమంత్రిగా జర్నలిస్ట్‌లకు అనేక హామీలు ఇచ్చారని,కానీ ఇప్పటివరకు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలు అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకస్మాత్తుగా అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక అర్థాంతరంగా మృత్యువాత పడుతున్నారని,మరి కొందరు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని, హెల్త్ కార్డులు అమలయ్యేలా వెంటనే చర్యలకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజేయు ఐజేయు మండల అధ్యక్షులు ఎస్.చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు రావి కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి బాలే శివప్రసాద్,ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, వీరగోని రమేష్‌గౌడ్,సిద్ధం సదానందం,మేకల మల్లేష్,మెట్టు మధుకర్,జిలుకర రమేష్, శ్రీమంతుల కొండాల్,బందెల శ్రీనివాస్,జర్నలిస్ట్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి కే.చంద్రశేఖరరావు అని ఎలిగేడు ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలు అన్నారు. గురువారం రుణమాఫీ చేస్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషక్త్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ నర్సోని సుధాకర్‌రావు,ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మహేందర్,బద్దం తిరుపతిరెడ్డి,దుర్గయ్య,బూర్ల సత్యం,బసంపల్లి వినోద్, కవ్వంపల్లి నారాయణ,బసంపల్లి రమేష్,కప్పల సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గురువామం పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూనేటి సంపత్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలని అన్నారు. పశువులు ఉన్నచోట బురదగా ఉండకూడదని పశువులు ఉండే చోటు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో సుమారు 298 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిటిసి దేవన్న,మండల పశువుల డాక్టర్ సురేష్,ఏవివో భాష,సౌమ్య,సురేందర్,గోపాలమిత్ర తిరుపతి,వంశీలు పాల్గొన్నారు.

## కార్మికులతో సహపంక్తి భోజనం చేసిన ఏగోలపు సదయ్యగౌడ్

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 29 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన బిజెపి నాయకులు ఏగోలపు సాదయ్యగౌడ్ అనంతరం కార్మికులతో సహా పంక్తి భోజనం చేశారు. బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని,జీవో నెం.51 ని సవరించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎర్రవెల్లి ముత్యంరావు,ఎండి ఖాజ,కలవేన గట్టయ్య,దోడ్ల రాజబాబు,ఎండి గౌసోద్దీన్,విట్టం సంపత్,మామిడి సుజాత,కన్నూరి రాజేశ్వరి,అర్రెపల్లి లక్ష్మీ,పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. నాయకులు భరి కుమార్,గోలి శ్రీకాంత్;బిజెపి గుడ్ల నరేష్,కోయ్యడ సతీష్‌గౌడ్,బొట్టు శేఖర్‌గౌడ్;రామోజుల వెంకటేశ్వర్లు,తగరపు రమేష్;యట తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించినందుకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు రైతు బీమా లక్ష రూపాయల లోపు రైతులకు రుణమాఫీ సకాలంలో ఎరువులు విత్తనాలు సాగునీరు అందించిన కేసీఆర్ ను రాబోయే ఎన్నికల్లో మూడోసారి కూడా సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యేగా దాసరి మోహర్‌రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్‌యాదవ్,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,వైస్ చైర్మన్ కామెడీ సంధ్య వెంకటరెడ్డి,సర్పంచులు బండ రవీందర్‌రెడ్డి,దొమ్మడి శ్రీనివాస్,బైరం రమేష్,ఎంపిటిసి పెండ్లి సంపత్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దేవయ్య,మండల కో ఆప్షన్ మెంబెర్ ఇబ్రహీం నాయకులు ఎండి రహీం,జిన్నా రామచంద్రరెడ్డి,బూసి సదాశివరెడ్డి,జంగా రమణారెడ్డి,దాసరి నరేందర్,వడ్నాల శ్రీనివాస్, రమేష్,మోహన్‌యాదవ్,గొడుగు మల్లయ్యయాదవ్,రాజేంద్రప్రసాద్,ధర్మల రవి,ఖదీర్,పీక రాజయ్య, దండి అజయ్,కొంతం మహేందర్,రానవేణ మానస,సల్వాల సుమలత తదితరులు ఉన్నారు.

## మండలంలో క్షుద్ర పూజల కలకలం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నరాతుపల్లి,మొట్లపల్లి గ్రామాల రహదారి మూలపై రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తులు పసుపు, కుంకమ, నిమ్మకాయులు,కొబ్బరికాయలతో,క్షుద్ర పూజ చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. క్షుద్ర పూజలకు పంది పిల్లను బలి ఇవ్వడంతో అటు వైపు వెళుతున్న ప్రయాణికులు గ్రామస్థులు అది చూసి భయాందోళన చెందతున్నారు. ఆదివారం బుధవారం వచ్చిందంటే చాలు గ్రామ కూడల్లో క్షేద్ర పూజలు దర్శనం ఇవ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షుద్ర పూజలు పాల్పడుతున్న వారిని పట్టుకొని శిక్షించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.


## 13వ జాతీయ అవయవదాన దినోత్సవం

**ఓదెల, ప్రభాత వార్త:**



13వ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీధర్ చే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి శరీర అవయవ దానాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ... సదాశయ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. అలాగే మారుమూల మండలం ఓదెలలో అత్యధికంగా నేత్రదానం చేయడం సమాజానికి ఆదర్శమని, డాక్టర్ భీష్మాచారి నాయకత్వంలో ఓదెల మండలం సభ్యుల కృషిని అభినందించారు. ఎస్ఐ ని ఫౌండేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, కె. వెంకటేశ్వర్లు, సంతోష్, సారంగం పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రాణం తీసిన పబ్‌జి గేమ్

**- పబ్‌జి వద్దని మందలించిన తల్లిదండ్రులు**

**- పబ్‌జికి బానిసై ఆత్మహత్య**

**చొప్పదండి ప్రభాతవార్త:**



విద్యాబద్దులు నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుని కన్న తల్లిదండ్రులను పున్నామ నరకం నుండి రక్షిస్తాడని బావించిన ఆ తల్లిదండ్రుల కళలు కళలుగానే మిగిలిపోయాయి. స్మార్ట్‌ఫోన్ లో పబ్‌జి గేమ్‌కు బానిసై ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. నిత్యం సెల్‌ఫోన్‌లో పబ్‌జి గేమ్ ఆడడాన్ని చూసిన ఆ తల్లిదండ్రులు పబ్‌జి బానిస కావద్దని చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలనిసూచించడంతో తల్లిదండ్రులను భయపెడుదమని గ్రామంలోని గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు పోలీసులు మృతుని తండ్రి లంక అంజయ్య అందించిన వివరాల ప్రకారం రుక్మాపూర్‌గ్రామానికి లంక రమేష్ మానకొండూర్ మండలంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందాడు. ప్రథమ సంవత్సరం వారికి క్లాసులు ప్రారంభం కాకపోవడంతో ఇంట్లోనే ఖాళీగా ఉంటూ స్మార్ట్‌ఫోన్‌లో పబ్‌జి గేమ్ ఆడుతు ఉండేవాడు. రోజు రోజుకు ఈ గేమ్ అతనికి మరింత ఆసక్తి పెరిగి నిత్యం పబ్‌జి ఆడే స్థాయికి చేరుకుని బానిసయ్యాడు. పబ్‌జి గేమ్‌కు బానిస అవ్వడాన్ని గమనించిన తల్లిదండ్రులు ఈ గేమ్‌కు బానిస కావద్దని మందలించారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులను భయపెడుతామనే దృక్పథంతో రుక్మాపూర్‌లోని ఒక కుంట వద్దకు వెళ్లి గడ్డిమందు సేవించాడు. అనంతరం వాంతులు చేసుకోగా, స్థానికులు మృతుని అన్నకు ఫోన్‌లో సమాచారం అందించగా అయనను కరీంనగర్ ఆసుపత్రికి చికిత్స నిమత్తం తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి లంక అంజయ్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ చెపడుతున్నట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.

## సుంకరి ఇస్సాదారుల అరెస్ట్

**చందుర్తి, ప్రభాతవార్త.**



ఉద్యోగ భద్రత కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారం మేరకు సుంకరీ ఇస్సాదారుల సంఘం అధ్యక్షులు నీరటి శ్రీనివాస్‌తోపాటు పలువురిని గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ హక్కులకై ప్రభుత్వాలను అడిగేందుకు అసెంబ్లీకి వెళితే అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లనే అక్రమ అరెస్ట్‌లు జరుగుతున్నాయని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ఇస్సాదారులకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో నెంబర్ 81ను రద్దు పరిచి ఓటా బంది విధానాన్ని ప్రవేశ పెట్టాలని అన్నారు. లేకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం శివపల్లి శివారులోని బోడగుట్టకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ జే.స్వర్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల అండతో కొంతకాలంగా బోడగుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే మాఫీయా ఇష్టానుసారంగా మట్టిన తరలిస్తూ అమ్ముకుంటున్నారని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామన్నారు.

# రైతు రుణమాఫీ ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు

కథలాపూర్, ప్రభాతవార్త



నేటి నుండి రైతు రుణమాఫీ ప్రకటించిన సీయం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక ఎమెమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదేశానుసారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల సంక్షేమం, వారి అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. లక్ష రుణ మాఫీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం హర్షనీయమని, రైతులు కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకొని అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎంజి.రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ చుక్కదేవరాజం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు సింగిల్‌విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే ఆరోగ్య సమాజం



కోరుట్ల, ప్రభాతవార్త

పుట్టిన బిడ్డకు పట్టిన తల్లిపాలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రేమలత అన్నారు. పట్టణంలోని జవహార్‌రోడ్-2, కోరుట్ల అర్బన్-1, ఐబి రోడ్-1, హాజీపురలలోని అంగన్‌వాడీ సెంటర్‌లలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ, తల్లుల జీవితాల్లో తల్లిపాల ప్రాముఖ్యత, దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంలో సమానమని, బిడ్డ, శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రోటీన్లు, విటమిన్ల వంటి పోషకాలన్నీ తల్లి పాలలో సమతూకంలో ఉంటాయన్నారు. కాన్పు అయిన తర్వాత అరగంట నుండి వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యత ముఖ్యమైందని, భావి ఆరోగ్యానికి భీజం వేసిది ముర్రుపాలేనన్నారు. ఈ పాలలో ఉండే ఇమ్యునోగ్లోబులిన్లు బిడ్డ రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి తోడ్పడుతాయని, ఇన్స్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతాయన్నారు. రెండు వారాల తర్వాత తల్లిపాలలో 90శాతం నీరు, 8శాతం పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లు, 2శాతం ఖనిజాలు, విటమిన్లు ఉంటాయన్నారు. ఈ విధంగా బిడ్డ అవసరాలకు అనుగుణంగా మారిపోయే తల్లిపాలను మించిన ఆరోగ్యం మరొకటి ఉండదన్నారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు కవిత, జులేఖ, రమాదేవి, సుల్తానా, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, రమాదేవి, ఆశావర్కర్లు లత, అన్నపూర్ణ, జ్యోతి, మమత, రాధిక, నాగమణి, రాజేశ్వరి, ఆర్‌పీలు రాధ, దివ్య, ఇర్ఫానబేగం, వసంతలతో పాటూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు శృతిలయ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకోవడం వల్ల, మూతలు లేని బయట వస్తువులు తినడం, చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల పిల్లల్లో నులిపురుగులు తయారు అవుతాయని, ఈ మాత్రలు వేసుకోవడం వల్ల వాటిని నివారించవచ్చన్నారు. ఆయా కళాశాలల, పాఠశాలల నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటూ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నులిపురుగుల దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంధ్యారాణి, కౌన్సిలర్ మ్యాకల అనురాధ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలు ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీష్, డాక్టర్ రేవతి, హెచ్‌ఈ శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, ఫాతిమా, ఆశాలు, విజయలక్ష్మి, వసంత, జమున, అంగన్‌వాడీలు రాజేశ్వరి, సుమలత, పుష్పలత, లావణ్య, లత, ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

వీర్నపల్లి, ప్రభాతవార్తః



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. వీర్నపల్లి మండల నూతన తహసీల్దార్‌గా గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా నుంచి ఇక్కడికి రాగ ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ తఫజుల్‌హుస్సేన్ నిజామాబాదు జిల్లా మోపాల్‌కు బదిలీ అయ్యారు. ఎంఆర్‌వో ఉమారాణి సిబ్బందితో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉమారాణికి శుభాకాంక్షలు తెలిపారు.

## నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేసిన ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



జాతీయ పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్ లు హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు కేసీఆర్

వీణవంక, ప్రభాత వార్త:



రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ రైతు బాంధవుడు అని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధావ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లు కొనియాడారు. గురువారం వీణవంక మండల కేంద్రంలో సిఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయగా బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, రైతులు హర్షిస్తూ మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నేతలు, రైతులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేసీఆర్ అధికారం చేపట్టి 9 సంవత్సరాలు నడుస్తున్న రైతు సంక్షేమ దిశగా రైతులు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుకు పెట్టుబడి సహాయం, రైతు భీమా లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు నీల కుమార్, బండారి ముత్తయ్య, కాంతారెడ్డి, నర్సయ్య, లక్ష్మి, మహేందర్ రెడ్డి, రమేష్, సారయ్య తో బిఆర్ఎస్ నేతలు, రైతులు పాల్గొన్నారు.




## 23వ వార్డులో సంజయ్‌కుమార్ పర్యటన

కోరుట్ల, ప్రభాతవార్త



మన ఇంటికి -మన సంజయ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గురు వారం పర్యటించారు. భారీ వర్షాల వల్ల వరదకు గురైన ప్రాంతాలను సందర్శించి, వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. ఇలాంటి వరద రాకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలంతా వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవిప్రభాకర్, కేడీసీసీ చైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా మోహన్

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పెగ్గెర్ల గ్రామానికి చెందిన బాపురపు లక్ష్మణ్ ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసమై సర్వస్వం కోల్పోయారు. కూలిపోయిన ఇంట్లోనే ముగ్గురు పిల్ల లతో జీవం సాగిస్తున్నారు. విషయం తెలిసిన బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు డాక్టర్ గోలి మోహన్ తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. 10వేలు అందించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెన, దూలూర్ గ్రామాల్లో విద్యుత్ అధికారుల పరిశీలన

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని బొమ్మెన, దూలూర్ గ్రామాల్లో ఇటీవల భారీగా వరదలు రావడంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు, ఫోల్స్ నేలమట్టం అయ్యాయి. అట్టి ప్రాంతాలను జగిత్యాల డైరెక్టర్ పి.గణపతి గురువారం సాయంత్రం పరిశీలించారు. కోరుట్ల మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామాల్లో సైతం పర్యటించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన అంచనాలు తయారు చేసి నివేదిక అందజేయాలని సూచించారు. ఆయన వెంట మెట్‌పల్లి డీఈఈ గంగారాం, కోరుట్ల ఏడీఈలు మనోహర్, రఘుపతి, ఆంజనేయులు, కోరుట్ల రూరల్, కథలాపూర్‌లు ఏఈలు శ్రీనివాస్, జమీల్‌పాషా తదితరులున్నాయి.

## రెండవ రోజు కొనసాగిన శక్తి పంచాయతన యాగం

కోరుట్ల, ప్రభాతవార్త

అధిక శ్రావణ మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం శ్రీవిద్యాసేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రయాహ్నిక పంచకుండాత్మ శక్తి పంచాయతన యాగం రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాజేశ్వరశర్మ, పాలెపు శ్యాంసుందర్‌శర్మల ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం స్థాపిత దేవతార్చన, శ పంచాయతన అర్చన, అరుణహోమం, గణేశ సహ ప్రమోదక హోమం, కుంకుమార్చనలు, శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల కనుల పండవగా నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కొడకండ్ల రాధాకృష్ణశర్మచే మహాలింగార్చన, నామ సంకీర్తన వైభవంగా చేపట్టారు. నిర్వాహకులు పాలెపు నర్మదరాజేశ్వరశర్మ, శ్యామ్‌సుందర్‌శర్మ, భీర్నంది భానుమూర్తి, సేవాపతి ప్రవీణ్‌కుమాచారార్య, చంద్రశేఖరశర్మ, నితిన్‌కుమార్, సతీష్ పాండే, సాయికిరణ్‌శర్మ, రాజేంద్రప్రసాద్‌శర్మ, వెంకటరమణ, నరసింహమూర్తి, అరుణ్‌శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, కాల్వగడ్డ శ్రీరామలింగేశ్వర ఆలయ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రైతు పక్షపాతి సిఎం కెసిఆర్

వెల్గటూర్, ప్రభాతవార్త :



రైతుల పక్షపాతి సిఎం కెసిఆర్ అని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపిపి కునమల్ల లక్ష్మి, మండల పార్టీ శ్రేణుల సమక్షంలో సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ పాలాభిషేకం చేశారు. అనంతరం పటాకాయలు పేల్చి, స్వీట్స్ పంపిణీ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతు సంక్షేమానికి 24 గంటల కరెంటు, రైతుభీమా, రైతుబంధు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ప్రవేశపెట్టి, వాటిని అమలు చేసిన ఘనత ఒక్క కెసిఆర్‌కు దక్కుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ముగాల సత్యం, రంగు తిరుపతి, పదిరా నారాయణరావు, పెద్దూరి భరత్, కొప్పుల సురేష్, సంకోజి తిరుమల చారి, అల్లం దేవక్క, కొప్పుల సాగర్, కునమల్ల లింగయ్య, ఎర్రోళ్ల మహేష్, బందెల రాజయ్య, రామిల్ల సనీల్, గుండా జగదీశ్వర్, బందెల నర్సయ్య, మేరుగు అశోక్, గోళి రత్నాకర్, దావుల లక్ష్మణ్, కుమ్మరి వెంకటేష్, చిలువేరి తిరుపతి, బిడారి తిరుపతి, బందెల రాజయ్య, అల్లం శంకరయ్య, నాగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేచపల్లిలో ఘనంగా తీజ్ పండుగ

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని మ్యాదారం తాండా గ్రామంలో తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్, ఎంపి టిసి లావణ్య గంగాధర్, మాజీ జెడ్పిటిసి సరళ, నాయకులు దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## దూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ ఆచార్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ధూపదీప నైవేద్య అర్చక సంఘం గురువారం రోజున శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవస్థానంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర వర్క్ బోర్డు మెంబర్ జక్కాపురం నారాయణ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు వేటూరి ఆంజనేయస్వామి, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కదిరి నారాయణరావు, జిల్లా అధ్యక్షులు నాగరాజు, మహేంద్రచారి, ఆత్మరామ్‌శర్మ, ఫణీంద్రశర్మ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు, సలహాదారుగా తీరున హరి సత్యనారాయణ ఆచార్య, అధ్యక్షులుగా కురుమాచలం సత్యనారాయణ ఆచార్య, ఉపాధ్యాక్షులుగా గోవర్ధన అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం ఆంజనేయులు, కోశాధికారిగా గుండి వినయ్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా కురుమాచలం శ్రీనివాసాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్యసమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

ఓదెల, ప్రభాత వార్త:





ఓదెల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఎంపిపి కునారపు రేణుకాదేవి అధ్యక్షతతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 అంశాలపై చర్చ జరుగుతుండగా ఈ సమావేశానికి స్వల్ప సంఖ్యలో హాజరైనా సర్పంచులు కోట దామోదర్ రెడ్డి, గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, పల్లె ఓదెలు, తెలుసూరి కొమురయ్య, అంకం రమేష్ ఈ సమావేశాన్ని బహిష్కరించారు. ఎంపిపి రేణుకాదేవి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ.... గత కొన్ని సర్వసభ్య సమావేశాల్లో గ్రామ అభివృద్ధికి వివిధ అంశాలపై సర్వసభ్య సమావేశంలో అనేక తీర్మానాలు చేసినప్పటికి ఇప్పటి వరకు ఏ ఒక్క తీర్మానం ఎలాంటి పురోగతి లేదని, దీనిపై ఏ అధికారిని అడిగిన స్పందించలేదని గ్రామ ప్రజలతో ఎన్నుకోబడ్డ మమ్మల్ని ప్రజలు చీదరించుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ఈ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపిటిసిలు ఐరెడ్డి సరోజన, గోపు లావణ్య, నోముల పద్మావతి, జీల తిరుపతి, కారంగుల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఎండి. షాహిద్ హాలీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేసి ప్రారంభించిన ఎంపిపి దొడ్డె మమత

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందం చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రలు వేసి ప్రారంభించారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్ మాత్రలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా పర్యవేక్షణలో 48 ప్రభుత్వ పాఠశాలలు 60 అంగన్‌వాడీ కేంద్రాలు 16 ప్రైవేటు పాఠశాలలు, 1 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4 ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడు ప్రైవేటు డిగ్రీ కళాశాలలో మొత్తం 12,500 మంది పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్‌జెడి సత్యనారాయణ రెడ్డి పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేసి లాంఛనంగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ... ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విడపు శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్స్ అపర్ణ, సంధ్యారాణి, మహాన్నత, కార్తీక్, సిహెచ్ఓ శంకర్ రెడ్డి, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, చంద్రశేఖర్, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య, రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులు ఉచిత వైద్య సేవలను వినియోగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, కార్మిక శాఖ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కాంతమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య ఆవదలో అండగా ఉన్నానని మృతురాలి కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని పరామర్శించి ఆమె కుమారుడు సదయ్యకు 2వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, రాజయ్యలు ఉన్నారు.

## 29వ రోజుకు చేరిన జీపి కార్మికుల సమ్మె

సైదాపూర్, ప్రభాత వార్త:

గురువారం సైదాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో



గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ కుమార్ ఆధ్వర్యంలో సమ్మె 29 రోజులకు చేరుకుంది. అలాగే సమ్మెకు మద్దతుగా బిసి సంక్షేమ సంఘం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ... మా సమస్యల పైన ప్రభుత్వానికి పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్మికుల సమ్మె న్యాయమైందని, తమ హక్కులను నేరవేర్చాలని, జీవో నెం 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము గ్రామంలో డ్రైనేజీలలో దుర్గంధ వాసనలో పనిచేస్తున్న మాకు సరైన వేతనం లేదని, మేము ఆసుపత్రులలో వైద్యం కోసం పోయిన మాకు వైద్యఖర్చులు ఇచ్చేవారు ఎవరు లేరని, ఆ ఖర్చులు మేమే భరించుకోవాల్సి వస్తుందని, మేము చేస్తున్న సమ్మె మా న్యాయమైన కోరికలు వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఫార్వర్డ్ నాయకులు గడిపే సజీత్ కుమార్, పారిశుద్ధ్య కార్మికుల నాయకుడు ములుగూరి ప్రేమ్ కుమార్, సుంకరి సంపత్, వీరయ్య, నమిండ్ల మహేందర్, మొలుగు ఎల్లయ్య, చొప్పరి కుమారస్వామి, పైడిపల్లి కుమార్, ములుగూరి సదయ్య, తిరుపతి, కోయడ పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు శ్రేష్ఠమైన ఆరోగ్యం

వీణవంక, ప్రభాత వార్త:



తల్లిపాలతోనే పిల్లలు శ్రేష్ఠమైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు వివేకానంద రెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం వీణవంక మండలం కొండపాక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. శిశువుకు పుట్టినప్పటి 6నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ వివరించారు.




# ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల, జూనియర్ కళాశాలలో ఎంపిపి జాజాల భీమేశ్వరి అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి భీమేశ్వరి మాట్లాడుతూ అర్హులైన 1 నుండి 19సం.ల వయస్సుగల పిల్లలు, కౌమరులకు అల్బెండజోల్ మాత్రలు ఈరోజు నుండి వేయనున్నట్లు తెలిపారు. గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఒకటి నుండి ఐదు సం.ల వయస్సుగల పిల్లలకు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందజేస్తారాని ప్రతి ఒక్కరు మాత్రలు వేసుకోవాలన్నారు. అలాగే అని ్న ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో, పాఠశాలల్లో, కెజిబివి, మోడల్ స్కూల్ మొదలైన వాటిలో వారి సంబంధిత హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్‌ల ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఆశాలు, ఎఎన్ఎంలు సహాయకారిగా ఉంటారాని అన్ని గ్రామాలలో సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రోగ్రామ్ అధికారి డా.శ్రీని వాస్ మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవని ఇట్టి మాత్రలు వేసుకోవడం వలన రక్తహీనతను నియంత్రిస్తుందన్నారు. పోషకాహార ఉపయోగితను మెరుగుపరుస్తుందని పిల్లల సంపూర్ణ శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ మాత్రలు 1-2 సం.ల పిల్లలకు అర మాత్ర, 2-9సం.ల పిల్లలకు ఒక మాత్ర వేయాలని సూచించారు. అనంతరం ఎంపిపి జాజాల భీమేశ్వరి పిల్లలకు అల్బెం డజోల్ మాత్రలు వేసి



కార్యక్రమాంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్‌చైర్మెన్ లక్ష్మారెడ్డి, ఎంపిటిసి రాములు, ప్రజాప్రతినిధులు జగన్‌రావు, జెడి సుమన్, చిన్నారెడ్డి, కంఠం రమేష్, బద్దం గోపి, రాజేం ధర్, ఎంపిడిఒ ప్రభు, తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ గీతా, సిహెచ్ఒ విజయభాస్కర్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశం, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**



అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్, సూపర్‌వైజర్ హైమదిబేగం తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కారమని తల్లిపాలతోనే చిన్నారులకు ఆరోగ్యంగా ఎదుగుతారాని పిల్లలకు ముర్రుపాలు అందించాలని సూచించారు. అలాగే పిల్లలకు కడుపులో నట్టల నివారణపై అవగాహన కల్పించి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినీత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, ప్రమీల, రాజేశ్వరి, వైద్య సిబ్బంది కృష్ణవేని, సిఎలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**



రైతులను ఋణమాఫీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ బద్దం సుగుణ రాజేష్‌ల ఆధ్వర్యంలో రైతులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం గురువారం నిర్వహించారు. ఈ మేరకు ఎంపిపి సాయిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు సంక్షేమమే లక్ష్యం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**



మలా ్లపూర్ మండలంలోని దాంరాజ్‌పల్లి గ్రామంల వరి మొక్కజొన్న, సోయబిన్ పంటలను వ్యవసా యాదికారి లావణ్య గురువారం పరిశీలిం చారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల్లో భాగంగా 20కెజిల యూరియా, 15 కెజిల పోటాష్ వేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగు ఉన్నట్లు గమనించినట్లయితే వెంటనే 80మి.లీ కోరంత్రనిలిప్రోల్ 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. సోయబిన్ పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు ఆశించే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు 10కెజిల కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరంలో వెదజల్లాలన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణ అదికారి వంశీ, రైతులు బద్దం కమలాకర్‌రెడ్డి, బద్దం కృష్ణ, సరసాని నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును హైదరాబాద్‌లో సిఎం కార్యాల యంలో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి టేకదారుల పాలాభిషేకం

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో బిడి కంపెనీ టేకదారులకు రూ.2వేల ఆసరా పెన్షన్ అందించనున్నట్లు సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని టెలిఫోన్ బీడీ కంపెనీ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో మండల టేకదారులు, బీడీ కంపెనీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిడి కార్మిక సంఘ నాయకులు ఎండి మౌలానా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ మేరకు ఎండి మౌలానా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బిడి పరిశ్రమ సరిగా నడవకపోవడంతో టేకదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తరుణంలో ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి గతంలో విన్నవించగా స్పందించిన కెసిఆర్ ఆసరా పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారాని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెన్షన్‌ను అమలు చేసినందుకు సిఎం కెసిఆర్‌కు, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, బిడి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిడీ కంపెనీ టేకదారులు, బిడీ కార్మిక నాయకులు, బిడీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతురుణమాఫీతో రైతన్నల సంబరాలు

### ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

**మానకొండూర్,ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రైతురుణమాఫీ చేయడం పట్ల రాష్ట్ర రైతన్నలు కళ్లల్లో ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూర్ కేంద్రంలో రైతుబంధు కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపఠాలకు రైతన్నలు పాలాభిషేకం చేసి ఆనందోత్సాలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు హాజరై రైతులతో కలిసి చిత్రపఠాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ యాసంగి, ఖరీఫ్ సీజన్లలో మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులకు 150కోట్ల రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పెట్టుబడికోసం ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్లోద్దని రైతుబంధు పథకం ప్రవేశపెట్టి ఎకరాకు 10వేలు అందించడం జరుగుతుందన్నారు. రైతుల కళ్లలో ఎప్పుడు చిరునవ్వు తప్ప కన్నీళ్లు కనిపించోద్దనే లక్ష్యంతో ఇచ్చినమాట ప్రకారం రైతురుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల మధు, శ్యాంసోన్, ఎడ్ల సతీష్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఆడప శ్రీనివాస్, పెండ్యాల సతీష్, గోపు రవీందర్‌రెడ్డి, పురం అనిల్, రాయికంటి కిరణ్, వీరేశం, ఎరవేణి రామాంజనేయులు, పారునంది కిషన్, గడ్డి గణేష్, కోంద్ర నిర్మల, దండుబోయిన శేఖర్, పిండి సందీప్, అట్ల గట్టయ్య, మహేష్, పడాల సతీష్‌గౌడ్, శాతరాజు యాదగిరి, ఎర్ర మల్లయ్య, సిరిశెట్టి రాజేందర్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, కముటం సంపత్, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

**మానకొండూర్,ప్రభాతవార్త :**
మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో మడ్డి కిషన్‌గౌడ్, టప్ప కొమురయ్య, కండె లస్మయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా, గురువారం మానకొండూర్ మాజీ ఎమెమల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్ బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంద్రాల రాజేశం, కనకం నరేష్, ప్రవీణ్, తడకపల్లి నారాయణ, జాగిరి రమేష్‌గౌడ్, నడిగొట్టు క్రాంతి పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

**మానకొండూర్,ప్రభాతవార్త :**



పెండింగ్ స్కాలర్షిప్, రీయంబర్స్మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి చైతన్య మహాపాదయాత్ర గురువారం మానకొండూర్ చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 10సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కూడా చేసిందేమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని ప్రతియేటా రాష్ట్ర బడ్జెట్లో కోత వేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తుందని ఆరోపించారు. మూడు సంవత్సరాలనుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ ఇంతవరకు కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేట న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రోహిత్, పిట్టల రాకేష్, వినయ్, సందేశ్, సురేష్, వినీష, శ్రీజ, శ్రీవాణి పాల్గొన్నారు.

## గంభీరావుపేట తహసీల్దార్‌గా భూపతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల తహసీల్దార్‌గా లగిశెట్టి భూపతి గురువారం చార్జీ తీసుకున్నారు. ఇప్పటీ వరకు తహసీల్దార్‌గా పనిచేసిన మదుసుధన్‌రెడ్డి బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా మద్దూర్ మండల తహసీ ల్దార్‌గా పనిచేసిన భూపతి ఇక్కడ చార్జీ తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు పలువురు రెవెన్యూ సిబ్బంది ఈ సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు.

# నూలి పురుగులను పూర్తి స్థాయిలో నివారించాలి

### జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా లో నూలిపురుగులను పూర్తి స్థాయిలో నివారించాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం గీతనగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆల్బెండొజల్ మాత్రం ఎటువంటి హాని చేయదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండొజల్ మాత్ర వేయడం వల్ల కడపులో పెరిగే నట్టలను పూర్తి స్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు. సంవత్సరం పిల్లల నుండి 19 సంవత్సరాల పిల్లలకి మాత్ర వేసేలా అధికారులు ,తల్లి దండ్రులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. పిల్లలు అరుబయట మట్టి కాళ్ళాతో ఆడుకోవడం మట్టిలో ఆడి చేతులు కడుక్కోండా భోజనం



చేయడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటి వల్ల నులిపురుగు తయారు వుతాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి సుమాన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డాక్టర్‌లు పాల్గొన్నారు.




## రైతుల సంక్షేమానికి కృషి

వీర్నపల్లి ప్రభాతవార్త



రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం ముఖ్యమంత్రి కేసీ ఆర్ పటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపు కున్నారు. టపాసులు పేల్చిన తర్వాత మిఠాయిలు పంచిపెట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు, బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కళావతిసురేష్‌నాయక్, ఎంపీపీ భూలసంతోష్, సెస్ డైరెక్టర్ మల్లేశం, సర్పంచి దినకర్, మల్లేశం, నాయకులు బోయిని లింబయ్య, నాగరాజు, శ్రీరాం, గోవర్ధన్,దేవయ్య, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారు చేస్తున్న సమ్మెకు న్యాయం ఉందని కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య అన్నారు. గత జులై 6వ తేదీ నుంచి మండలంలోని పంచాయతీ సిబ్బంది తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు సూర సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ పక్షాన గురువారం సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి పంచాయతీ సిబ్బంది, పాలకుర్తి ఎంపిపి కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దుర్భర జీవితాలను గడుపుతూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి 10లక్షల పరిహారం చెల్లించాలన్నారుఈ సందర్భంగా సూర సమ్మయ్య తమ సొంత ఖర్చులతో సమ్మె చేస్తున్న కార్మికులకు, కుటుంబ సభ్యులకు భోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తలారి శంకర్, వేల్పుల రాజ్‌కుమార్, నార మల్లయ్య, తోట ప్రశాంత్, మేరుగు అశోక్, నార సత్తయ్య, వైద్య నరేష్, అరకాల సతీష్, నూకల గట్టయ్య, మాదాసు రాజ్‌కుమార్, సామంతుల అజయ్ తదితరులున్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమ అభివృద్ధి ద్యేయంగా ప్రజపాలన

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సబ్బండ వర్గాల సంక్షేమ అభివృద్ధి ద్యేయంగా ప్రజాపాలన అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం బైపాస్ రోడ్‌లోని నర్సింగ్ కాలేజి శాంతినగర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటు కార్యక్రమం భూమి పూజ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ ప్రజలకు అన్ని రకాల మౌళిక సదుపాయలను కల్పించి పట్టణ అభివృద్ధిలో భాగంగా బైపాస్ రోడును సుందరికరణలో భాగంగా జంక్షన్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. గౌడ కులస్తుల ఆత్మగౌరవానికి ప్రతీకగా గౌడ సోదురుల కోరిక మేరకు పాపన్న మహారాజ్ విగ్రహాని ఏర్పాటు చేయడం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తోట అగయ్య, డిఈ ప్రసాద్, బుర్ర నారయణ, అన్ని మండల నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన ప్రధాన కార్యదర్శిగా చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్‌ను నియామకం చేసినట్లు ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా మహా సభలో ఉన్నత పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముదిరాజ్ జిల్లా, మండల స్థాయి నాయకులందరిని సమన్వయ పరుస్తూ సంఘ బలోపేతానికి, ముదిరాజ్‌ల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకంనకు సహకరించిన రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పిట్టల రవీందర్, రెడ్డవేని మధు, కొలకాని నర్సయ్య, పండుగ బాలు, పోలు లక్ష్మణ్, పండుగ నాగరాజులకు గీకురు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## జెఎన్‌టియు లో నులి పురుగుల నివారణ దినోత్సవం

రామగిరి-ప్రభాతవార్త



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గురువారం మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీదర్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ నులి పురుగులు కలిగి ఉన్న పిల్లలు పౌషకాహార లోపం, రక్తహీనతతో, నిత్యం అలసటగా ఉంటారని, శారీరక పెరుగుదల, మానసిక అభివృద్ధిలో మందకోడిగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగ అధిపతి దుర్గారావ్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, డిస్పెన్సరీ ఇంచార్జ్ బాసాని రమేష్, పిహెచ్‌సి సిబ్బంది, డిస్పెన్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ఎలిగేడు, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఇటీవల తహసీల్దార్ బదిలీలలో జగిత్యాల జిల్లా కుడిమేల తహసీల్దార్‌గా పనిచేసిన జే.స్వర్ణ ఎలిగేడుకు బదిలీ కాగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.



## ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేత

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కార్మికులకు కార్మిక నాయకుడు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రోజువారి దినసరి కూలీలుగా పనిచేస్తూ రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కార్మికులు చాలామంది ఉన్నారని, వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు లేక ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను వినియోగించుకోవడం లేదన్నారు. చాలీచాలని కూలీ డబ్బులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## ఓదెల తహశీల్దార్ గా బి. యాకన్న బాధ్యతలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల తహశీల్దార్ గా నూతనంగా వచ్చిన బి. యాకన్న కు డిప్యూటి తహశీల్దార్ అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, నర్సింగం, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ధరణి ఆపరేటర్స్ కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఎంపిపి కునారపు రేణుకా దేవి, జడ్‌పిటిసి గంట రాములు, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ యాకన్న మాట్లాడుతూ... ప్రజలు, రైతులు సమస్యలు ఏమున్నా కూడా నేరుగా సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు.

## నట్టల నివారణ మాత్రల పంపిణీ

ఎలిగేడు, ప్రభాతవార్త :



జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని జూల పల్లి మండలాల్లోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలి గేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్, జూలపల్లి, పెద్దాపూర్ మోడల్ స్కూల్ కస్తూరిబా పాఠశాలలలోని విద్యార్థులకు నట్టల మాత్రలను అందజేసినట్లు వైద్యాధి కారులు సంపత్‌రెడ్డి, నిస్సి క్రిష్టినా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి, జూలపల్లి ఎంపీపీ రమాదేవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక, సర్పంచులు సింధుజ, కావేరి వెంకటేశ్వరరావులతోపాటు ఏఎన్‌ఎంలు ఆశలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు గురువారం పాఠ్య పుస్తకాలను (వర్క్‌బుక్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు బోయినపల్లి తిరుపతి మాట్లాడుతూ వర్క్ బుక్కులు అనేది ఒక రకమైన విద్య మెటీరియల్ అని, ఇవి సాధారణంగా క్లాస్ రూమ్ అభ్యసనకు మద్ధతు ఇచ్చే విధానంగా కలిగి ఉంటాయని, విద్యార్థులు నిర్దిష్ట కోర్స్ కోసం ఉద్దేశించిన పలితాలను పొందేలా సహాయం చేస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థికి భిన్నమైన అభ్యాస శైలి ఉంటుందని, అందువల్ల వారు అన్ని అభ్యసలను గ్రహించడానికి కేవలం తరగతి గదులకు హాజరు కావడం సరిపోదని, వర్క్ బుక్కులు విద్యార్థులకు మెరుగైన సంభావిత స్పష్టతకు పొందడానికి సమాయపడే అన్ని రకాల అవకాశాలు పొందే విధంగా ఉంటాయని అన్నారు. పిల్లలు చదువులో వెనుకబడి ఉండకుండా చూసేందుకు వర్క్ బుక్స్ ఉపాధ్యాయులకు సహాయ పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్, మండల రిసోర్స్ పర్సన్స్ వినయ్, దేవరాజు, ఉమా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ, ఎడ్ల కిషన్, పుప్పాల శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

# ముదిరిన నారుమళ్లు.. దిగుబడి తగ్గుతుందన్న రైతన్నల దిగులు

- శాస్త్రవేత్తల సూచనలు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అనాధిగా రైతులు సహజంగా, సకాలంలో నార్లు పోసి, నాట్లకు సిద్ధమవుతుంటారు. ఇది అనాధిగా ఆచరిస్తున్న పద్ధతి. అయితే ఈ యేడు ఖరీఫ్ సీజన్‌లో వర్షభావ పరిస్థితుల వల్ల సకాలంలో పడగా, నారుమళ్లు ముదిరిపోయాయి. వ్యవసాయ బావుల వద్ద మే మాసం చివర రోహిణి కార్తీలో కోసిన వరినారును బావుల వద్ద నెలరోజుల క్రితమే రైతులు వరినాట్లు వేసారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఇంకా వరినాట్లు కొనసాగుతున్నాయి. ఆ తదుపరి మృగశిర, ఆరిద్ర, చిన్నపుష్యాల, పెద్దపుష్యాల కార్తులలో పోసిన నారుమళ్ల గత 15రోజులుగా రైతులు వరినాట్లు వేయడం వేగవంతం చేసారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాల వల్ల అనేక చోట్ల నారుమళ్లు ముదిరిపోయాయి. ఈ ముదిరిన వరినారును నాట్లుగా వేస్తే, ఎక్కడ దిగుబడి తగ్గుతుందోనన్న బెంగతో రైతన్నలు దిగాలు పడుతున్నారు. ఈ యేడాది ఖరీఫ్ ఆలస్యంగా భారీ వర్షాలు, వరదలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ఇప్పటికే ఈ సీజన్‌లో వరిసాగు విస్తీర్ణం, 1.24కోట్ల ఎకరాలు నాట్ల వేయవల్సి ఉండగా, కేవలం 70శాతం వరినాట్లు మాత్రమే పూర్తయ్యాయి. చెరువుల కింద, కుంటల కింద ఇంకా 30శాతం మేర వరినాట్లు వేయవల్సి ఉంది. నారుమళ్లు ముదిరిపోయాయన్న బెంగతో రైతులు నాట్లు వేయడానికి వెనుక ముందు ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త కె వెంకటేశ్వర్‌రావు రైతులకు విలువైన సూచనలు చేసారు. రైతులు 40-45రోజులు పైబడిన వరినారును నాటవల్సిన పద్ధతులపై శాస్త్రవేత్త సూచించిన సూచనలు ఇవే..

- ముదిరిన నారును ఉపయోగించి, నాట్లు వేసుకున్నప్పుడు 4-6 ఆకులు ఉన్న నారును ఉపయోగించాలని, ముదురు నారు నాటితే దిగుబడి తగ్గే అవకాశం ఉందని, అలాంటి వరినాటు పైపైన నాటితే పిలకలు ఎక్కువ తొడిగే అవకాశం ఉంటుందన్నారు.





- ముదురు నారు నాటేటప్పుడు నిర్ణీత విస్తీర్ణంలో కుదుర్ల సంఖ్యను పెంచి దగ్గర, దగ్గర కుదురుకు 6-8 మొక్కల వంతున నాటు వేయాలని తెలిపారు.
- ఇలా ముదురు నారు నాటినప్పుడు నత్రజని ఎరువును సిఫారసు చేసిన మోతాదు కంటే 25శాతం పెంచిమూడు దఫాలుగా కాకుండా, రెండు దఫాలుగా అంటే 70శాతం ఆకరి దమ్ములోను, మిగతా 30శాతం అంకురం దశలోను వాడాలి. అనగా, ఒకటిన్నర బస్తా యూరియా ఎరువును సూచించిన బాస్పారం, పొటాష్ ఎరువులతో కలిపి నాటుకు ముందుగా వేసుకోవాలన్నారు.
- నత్రజని ఎరువులను బురద పదనులో మాత్రమే సమానంగా వెదజల్లి 36-48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలని సూచించారు.
- వరినారుని వేరు చేసి నాటుటకు సిద్ధం చేసినప్పుడు వరినారు కట్టల చివర్లను తుంచివేయాలని సూచించారు.ఇలా చేయడం వల్ల వరినారులో ఉండే కీటకాలను నియంత్రించవచ్చని, ముఖ్యంగా కాండం తొలుచు పురుగు ఆకుల కొనలపై పెట్టిన గుడ్లు నాశనం అవుతాయని శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, జక్కు విజయ్‌కుమార్ రైతులకు సూచనలు చేసారు.

ఆలస్యంగా నాట్లు వేస్తున్న రైతులు దొడ్డు రకాల వరి నాట్లకన్న, సాంబమసూర్ లాంటి ఏ సన్నరకం వరివంగడాలైన ఆలస్యంగా వేసినప్పటికీ దిగుబడి మంచిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. ఇప్పటికే ఈ సీజన్‌లో సాగువిస్తీర్ణం వ్యవసాయ శాఖ అంచనాల మేరకు 1.24 కోట్ల ఎకరాలుకాగా, కేవలం 82లక్షల ఎకరాలలో పంటలు వేసినట్లు వ్యవసాయ శాఖ గణంకాలు తెలుపుతున్నాయి. పత్తి 43.25లక్షల ఎకరాలు కాగా, వరి 25.52లక్షల ఎకరాలు, పప్పు ధాన్యాలు 4.80లక్షల ఎకరాలు, సోయాబిన్ 4.20లక్షల ఎకరాలు, మొక్కజోన్న 4.51లక్షల ఎకరాలలో రైతులు సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ గణంకాల లెక్కలు తెలుపుతున్నాయి. ఈ సీజన్‌లో రైతులు చెరువుల కింద, కుంటల కింద నాట్లు వేసే ముదిరిన వరినార్లను ఈ నెల 15వ తారీఖులోపు నాట్లు వేసినట్లయితే కొంతమేర దిగుబడి తగ్గిన రైతులకు మంచి ఫలితాలే ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నాయి.

# రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిసి సంక్షేమ సంఘం నేతలు

**జగిత్యాల,ప్రభాతవార్త :** రాష్ట్రంలో భారీ,అతిభారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగింది.అంతే కాకుండా వేలాది ఎకరాల్లో రైతులు పంటలను కూడా నష్టపోయిన విషయం తెలిసిందే,కానీ ఇంత వరకు వరద నష్టం బాధితులకు ఎలాంటి సహాయం అందలేదు.కావున ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకోవాలని ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,ఆస్తి,పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను పంపించి నష్టం అంచనా వేసి పరిహారం క్రింద పాక్షికంగా నష్టం జరిగిన కుటుంబానికి రూ.20 వేలు,పూర్తి నష్టం జరిగిన వారికి రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని తక్షణం అందించాలని,అధిక వరదలతో పంటపొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన కారణంగా ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ధ్వంసమైన రోడ్లు, బ్రిడ్జిలు వెంటనే మరమ్మత్తులు చేయించాలని, వరి, పత్తి, మొక్కజొన్న, పసుపు, మిర్చి తదితర పంటలను అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనావేసి పరిహారం అందించాలని జగిత్యాల



జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితోనే సాధ్యం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు. జూలపల్లి మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామంలో యాదవుల కోరిక మేరకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇటీవల పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. దీంతో అదే కమ్యూనిటీ భవనం వద్ద కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్, లెవెన్ కేవీ విద్యుత్ తీగలు అతి దగ్గరగా ఉండి చుట్టూ పక్కల వారికి ఇబ్బందిగా మారిందని రఘువీర్‌సింగ్‌కు తెలుపగా ప్రభుత్వం ద్వారా 2,12,238 రూపాయల నిధులను మంజూరు చేయించి ప్రొసిడింగ్ కాపీని యాదవ సోదరులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో జూలపల్లి మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇబ్బందిగా ఉందని యాదవుల కోరిక మేరకు తాను అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్‌ను యాదవ సోదరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రేషవేణి సతీష్, కొమ్ము సతీష్, మంద స్వామి, రేశవేణి మల్లయ్య, దుగ్యాల వెంకట్రావ్, మల్లెత్తుల కొమురయ్య, కొమ్ము భూమయ్య, మచ్చ యాదగిరి, కొమ్ము మల్లేష్, కటికె రెడ్డి తిరుపతి, రేషవేణి ఆశాలు, మంద తిరుపతి తదితరులున్నారు.

# కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావలన్నదే మా ఆకాంక్ష

- మచ్చలేని నాయకుడు కావాలి - అవినీతిలో మునిగిన నాయకుడు అవసరం లేదు
- ఇది రామగుండం ప్రజల మనోగతం
- 6వ తేదీ ఆదివారం బహిరంగ సభను విజయవంతం చేయండి
- విలేకరుల సమావేశంలో తేల్చి చెప్పి ఆ ఐదుగురు ఆశావాహులు




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రానికి మూడవ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ కావలన్నదే మా ఏకైక ఆకాంక్ష అని, అందుకోసం మేము ఎంతటి త్యాగానికి ఆయన సిద్ధంగా ఉన్నామని ఆ ఐదుగురు ఆశావాహులు ప్రకటించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్-బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కందుల సంధ్యారాణి, కొంకటి లక్ష్మీనారాయణ, బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పార్టీ పరంగా ఐదుగురం అన్ని విధాలుగా అర్హత కలిగి ప్రజాక్షేత్రంలో ఉన్నామని తెలిపారు. పార్టీలో తాము క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా కూడా ఐదుగురం వివిధ రంగాలలో ప్రజాప్రతినిధుల స్థాయికి ఎదిగామని, ఈ రోజు అదే అనుభవంతో పార్టీ టికెట్ ఆశిస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక సమర్థవంతమైన నాయకులు కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక లక్ష్యాలను అధిగమించి జాతీయ స్థాయిలో ఒక సంక్షేమ రాష్ట్రంగా చరిత్ర సాధించిన ఈ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ మరోసారి పదవీ బాధ్యతలు స్వీకరించి, బంగారు తెలంగాణ సాధించాలని తాము ఆకాంక్షిస్తున్నామని వారు చెప్పారు. రామగుండం ప్రజలలో కూడా రాష్ట్రం మొత్తంలో ఉన్న ఆదరణ, అభిమానం ఉందని, అయితే ప్రస్తుత ప్రజాప్రతినిధి అనేక అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, అవినీతిలో మునిగిపోయిన ఎమ్మెల్యే వల్ల పార్టీకి నష్టం వాటిల్లుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని తాము భావిస్తుంటే ప్రజాప్రతినిధి మాత్రం తనను ప్రజలు గెలిపిస్తారని భ్రమలు పడుతున్నారని వారు వ్యాఖ్యానించారు. దశాబ్ద కాలంగా తాము ప్రజాదరణ పొంది ప్రజలలో ఉన్న మమ్మల్ని పార్టీలో చులకన చేయాలని చూస్తున్నారని, అందరిలా ఈయన కూడా అవినీతి, ఆరోపణలు లేకుండా ఉంటే మేము కూడా ఈయనను సమర్థించే వారమని వారు అన్నారు. వందలాది మంది యువకులను మోసం చేసిన వారందరూ ఎమ్మెల్యేకు సమీప బంధువులు, సమీప అనుచరులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఈయన బిఆర్ఎస్ పార్టీ టికెట్లు ఇచ్చి పోటీ చేసిన వారు ఉండటంతోపాటు ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు కూడా ఈయన ప్రధాన అనుచరులు అని వారు తెలిపారు. ఒక నిబద్ధతతో పని చేసి పేద వర్గాల ప్రజలు, యువకులకు సహాయం చేయాల్సిన బాధ్యతలు గల ప్రజాప్రతినిధి ఒక గ్యాంగ్ లీడర్‌గా వ్యవహరించి, వందలాది మంది విద్యార్థులు, యువకులను మోసం చేసిన వారిని ప్రజలు ఎలా ఆదరిస్తారని, ఏ విధంగా సహకరిస్తారని వారు ప్రశ్నించారు. ఈ సారి ఉన్న ప్రజాప్రతినిధిని కాదని మరొకరికి టికెట్ ఇస్తేనే పార్టీ సులభంగా ఫలితం సాధిస్తుందని వారు సూచించారు.

**ఈ నెల 6వ తేదీ ఆదివారం బహిరంగ సభ..** ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ ఆదివారం నాడు మార్కండేయకాలనీలోని ఆర్‌కె గార్డెన్‌లో తమ మిత్రులు, సన్నిహిత సంబంధాలు కలిగిన ఉన్న శ్రేయోభిలాషులను ఆహ్వానించి, సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి ఈ సభ నిర్వహిస్తామని వారు తెలిపారు. అధిక సంఖ్యలో తమ శ్రేయోభిలాషులు పాల్గొనాలని వారు కోరారు.

## మానకొండూర్ ఎస్సైని కలిసిన బీజేపీ నాయకులు

**మానకొండూర్,ప్రభాతవార్త :** మానకొండూర్ ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన కదిరే శ్రీకాంత్‌ను గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మియాపురం లక్ష్మణాచారి, మండల ప్రధానకార్యదర్శులు సొన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండలాధ్యక్షుడు భాసబోయిన ప్రదీప్‌యాదవ్, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, నాయకులు రాపాక మహేందర్, ఆదెల్లి సంపత్, గడ్డి శివ పాల్గొన్నారు.



# అల్ఫోర్ మహిళ డిగ్రీ కళాశాలలో హరితహారం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన లియో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కెప్టెనన డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి, విశ్రాంతి అధ్యాపకులు హాజరై మాట్లాడుతూ.. శిలాజ ఇంధనాల వినియోగాన్ని కట్టడి చేస్తూ, ప్రత్యామ్నాయ తరగని ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, అడవుల నరికివేతకు మంగళం పాడుతూ బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో హరిత క్షేత్రాల అభివృద్ధి, మొక్కలు నాటడం, వృక్షాలను సంరక్షించుకోవడం ప్రధానమైన సమాజ యువత బాధ్యత అని లియో సేవకలును ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ వూట్కూరి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు సమాజహిత సేవలు చేయడానికి నేటి యువత ముందుకు రావాలని తెలిపారు. అల్ఫోర్స్ మహిళా డిగ్రి కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎకో, రెడ్ రిబ్బన్, కల్చరల్, ఊమెన్ ఎంపవర్‌మెంట్ లాంటి



పలు విభాగాల్లో పాల్గొంటున్న విద్యార్థినులు తమ వ్యక్తిత్వాన్ని మెరుగు పరుచుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లియో క్లబ్స్ అధ్యక్షురాలు ముస్కాన్ ఫాతిమా, కళాశాల అధ్యక్షురాలు లియో ప్రణవి, కార్యదర్శి పావని, కోశాధికారి లక్ష్మి ప్రసన్న, ఇతర లియో సభ్యులు పాల్గొని కళాశాల ఆవరణ, సమీప వీధుల్లో మొక్కలు నాటి నీరు పోశారు.

# కరీంనగర్ వార్త

## మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయాలి

**- ఆగస్టు 5వ తేదీన తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ**

**- అంబటి జోజిరెడ్డి, వాసుదేవరెడ్డి**




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మణిపూర్‌లో మహిళలపై ఆకృత్యాలు, దేశాన్ని రాజ్యహింసతో హైందవీకరించడం, మైనార్టీలు, జితులు, తెగలను నిర్మూలించడం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వ కుటిల పథకంలో భాగమే అని, మణిపూర్ అమానవీయ క్రూర దాష్టీకాలను బాధ్యులైన మోడీ, వీరేంద్ర సింగ్ డబులింజన్ సర్కార్ భర్తరఫ్‌కై దేశంలోని ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు పోరాడవలసిన అవసరం ఉందని అంబటి జోజిరెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా అసెంబ్లీలో పార్టీలకు అతీతంగా మణిపూర్ ఘటనపై మానవత్వంగా అన్ని పార్టీలు ఏకగ్రీవం నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్ర సీఎం బర్తరఫ్ చేసే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. వాసుదేవ రెడ్డి సిపిఐ మాట్లాడుతూ.. ఆగస్టు 5వ తారీఖును శనివారం కరీంనగర్‌లో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించే శాంతి ర్యాలీ సమావేశానికి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విజయ్‌కుమార్, అతికం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఏసీపీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ సిపి ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికిన 106 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దాని వల్ల వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉంది కనుక వారి కుటుంబ సభ్యులకు మద్యం త్రాగి వాహనాలు నడుపితే ప్రమాదాలు ఏవిధంగా జరుగుతాయో వారికి వివరించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపితే కోర్టు ఆదేశాల మేరకు వరాఇ యొక్క డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుందని, జైలు శిక్ష అనుభించవలసి ఉంటుందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 16 మంది వ్యక్తులు జైలు విక్ష పడిందని, కావున ఒకవేళ త్రాగి ఉటే డ్రైవింగ్ చేసుకుటూ వెళ్ళకుండా ఆటోలలో వెళ్లాలని, దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్స రమేష్, కరిములా ఖాన్ పాల్గొన్నారు.



## అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్‌లను 6వ తేదీన వర్చువల్‌గా ప్రధాని మోడీ ప్రారంభించనున్న నేపథ్యంలో రూ.26కోట్ల50లక్షల నిధులతో కరీంనగర్ రైల్వే స్టేషన్ కూడా అమృత్ భారత్ స్టేషన్ కింద ప్రారంభోత్సవం అవుతున్న దృశ్య కార్యక్రమ ఏర్పాటు పనులను గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక రైల్వే అధికారులతో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్ల వివరాలను జిల్లా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 39 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషనులుగా గుర్తించి, మొదటి విడతగా 21 రైల్వే స్టేషన్లను ఎంపిక చేసిందని, అందులో కరీంనగర్‌కు అవకాశం లభించడం సంతోషకరమన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణలో భాగంగా స్టేషన్‌లో స్వచ్ఛత, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్, ప్రయాణికులకు సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు వెనుక భాగాల్లో చిన్న గార్డెన్లు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్‌లు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకొనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, నార్త్‌జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటానికి సిద్ధమైన కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ

**- వాల్ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మంత్రి గంగుల కమలాకర్ కబ్జా చేసిన వక్ఫ్ బోర్డు భూముల విషయంలో ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన కూడా అధికారులు స్పందించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ పోరాటానికి సిద్ధమైంది. వక్ఫ్ బోర్డు భూముల విషంలో మంత్రి గంగుల కమలాకర్‌పై ఉన్నతాదికారులకు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన కూడా మంత్రిపై చర్యలు తీసుకోనందుకు గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సమద్ నవాబ్, కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వాల్ పోస్టర్, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడి నరేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు రహమత్ హుస్సేన్, ఎండి.తాజ్, ఎస్ఎ మోసిన్స, కమురుద్దీన్, సయ్యద్ అఖిల్, నిహాల్ అహ్మద్, ఎండి.ఇమ్రాన్, షాహిన్వా, మహమ్మద్ చాంద్, ఎండి.ఇమ్రాన్, ఇండి.ఇర్ఫాన్, అబ్దుల్ బారి, బషీర్, ఇమ్రాన్, మహమ్మద్ హనీఫ్, సయ్యద్ ఖలీద్, నాయకులు దన్నా సింగ్, గడ్డం విలాస్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎజ్రా, జీలకర్ర రమేష్, కుంభాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రైతులు రూ.రుణమాఫీ కోసం నాలుగున్నర ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఇన్నేళ్లుగా రైతుబంధు డబ్బులు వడ్డీ కింద బ్యాంకులు జమ చేసుకున్నాయని, రైతులు దీంతో ఆర్థికంగా నష్టపోయారని, కేసీఆర్ ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలుగా రైతాంగాన్ని మోసగించింది సరిపోయిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ చేసీన రూ.లక్ష రుణమాఫీని, వడ్డీతో సహా మాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని 18 గ్రామాలలో గల ఉన్నత పాఠశాలలలో, అంగన్‌వాడీ సెంటర్లలో, అదేవిధంగా గ్రామాలలోని 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు 3012 మంది పిల్లలకు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి సరిగొమ్ముల పావని, ఎమ్ఈవో శ్రీనివాస్, ఎంపిడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్‌కుమార్ హాజరయ్యారు. మండల వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల వలన రక్తహీనత, పౌష్టికాహార లోపం, ఏకాగ్రత లోపించడం, పిల్లలలో ఎదుగుదల వంటి లక్షణాలు కనిపిస్తాయని కావున వీటి నివారణకై అల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కళ్లకలకలు మొదలగు సీజనల్ వ్యాధుల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ చందు, డాక్టర్ ఖుద్‌సియా, డాక్టర్ అఖిల్ కుమార్, డాక్టర్ మొగిళి, సిహెచ్‌ఓ సాజిత్, శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి తహశీల్దార్‌గా ఇప్ప నరేందర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల నూతన తహశీల్దార్‌గా ఇప్ప నరేందర్ గురువారం రోజున ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన జింక జయంత్ సిద్దిపేట జిల్లాకు బదిలీ కాగా, అదే సిద్దిపేట జిల్లా నుండి బదిలీపై తహశీల్దార్‌గా నరేందర్ వచ్చారు. వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రైతు భూసమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ధరణి సేవల్ని రైతులు నిరంతరం వినియోగించుకోవాలని కోరారు. నూతన తహశీల్దార్‌కు రెవెన్యు సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. చిగురుమామిడి మండల తహశీల్దార్‌గా పనిచేసిన జయంత్ కేవలం 45 రోజులకే బదిలీ కావడం పట్ల మండల ప్రజల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వరద కాలువకు కలెక్టర్ ను శాశ్వత పరిష్కారం కోరిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద కాలువ వలన ప్రజలకు, కాలనీవాసులకు జరిగిన నష్టం శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ జిల్లా కలెక్టర్ బి. గోపిని కోరారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ బి. గోపి ఆదేశాల మేరకు 6వ వార్డులోని వరద కాలువ శాశ్వత పరిష్కారం కోసం జమ్మికుంట మున్సిపల్ టిపిఒ ఏ. శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది హౌసింగ్ బోర్డ్ వరద కాలువ మ్యాప్ అనుసంధానంగా చూస్తూ ప్రత్యామ్నాయంగా వరద కాలువ కోసం అన్వేషించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, టిపిఓ శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# రైతు పక్షపాతి సిఎం కేసీఆర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి, గండ్రపల్లి గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం తెలంగాణ సిఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా మడిపల్లి, గండ్రపల్లి గ్రామాల్లో సిఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హజరై పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు రుణమాఫీ చేయడం మూలంగా ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మరోకసారి కేసీఆర్ నిరూపించారని వారు కొనియాడారు. లక్ష రుణమాఫీ ఏదైతే ఉందో దశలవారిగా మాఫీ చేయడం జరుగుతుందని వారు సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, గ్రామశాఖ ఉపాధ్యక్షులు గంగారపు ప్రదీప్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు కస్తూరి రాములు, జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు ఒల్లాల శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కస్తూరి శ్రీనాథ్, సోషల్ మీడియా అధ్యక్షులు మహమ్మద్ రహమాన్, బిఆర్ఎస్‌వి అధ్యక్షులు పంజాల ప్రవీణ్, గ్రామ ప్రజలు, రైతులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మల్యాల మండలంలో వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మోడల్ స్కూల్ కస్తూర్బా పాఠశాలల్లో 1 – 19 ఏళ్ళలోపు గల వారందరికి అల్బోజోండల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారి శ్రీధర్ హజరై నులి పరుగులను నివారించడం వలన రక్తహీనత రాకుండా పిల్లల ఎదుగుదలకు దోహపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల వైద్యాధికారి మౌనిక, డిపిఎంఒ దేవ్ సింగ్, పిహెచ్ ఎన్. నాగలక్ష్మి తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోరిన ఏకైక సిఎం కేసీఆర్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో గురువారం సిఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బిఆర్ఎస్ నాయకులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమైక్య పాలనలో రైతులు సాగునీరు కరెంటు కోసం అప్పులు చేసి చివరికి ఆత్మహత్యలు చేసుకున్న చరిత్రను కొల్లొడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ నాటి చరిత్రను తిరగరాసి, రైతు పక్షపాతిగా మారి రైతు సంక్షేమమే ధ్యేయంగా దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉచిత కరెంటు నీళ్ళు అందిస్తూ రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని కూడా నిలబెట్టుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగ రెడ్డి, సాగర రావు, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు సామల దేవరాజం, కొండబత్తిని త్రినాథ్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ నిర్ణయం సాహసోపేతమైనది

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకున్న ఏకైక వ్యక్తి సిఎం కేసీఆర్ మాత్రమేనని, ఎన్నో కష్టాలను ఎదుర్కొం టున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను గుర్తించి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు బిడి కమీషన్ ఏజెంట్లకు సైతం ఆసరా పెన్షన్లను ప్రకటించడం, విఆర్ఏలను క్రమబద్ధీకరించడం, వైద్య ఆరోగ్య శాఖలో ఆదనంగా అంబులెన్స్ లను ఏర్పాటు చేయడం వంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు కల్పిస్తాయని బిఆర్ఎస్ నాయకులు, కరీంనగర్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మల్యాల మండలంలో పర్యటించి ప్రభుత్వం తాజాగా రైతులకు రుణమాఫీ అమలు ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ అన్ని వర్గాల ప్రజల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ ప్రకటన చేసి రైతు పక్షపాతి కేసీఆర్ మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. అనంతరం మల్యాలలో ఇటీవల మృతి చెందిన కొక్కుల వేణుగోపాల్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ జనగాం శేఖర్, రమేష్, కేశన్న, రాయమల్లు, లచ్చన్న, భూమన్న, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్‌లో నులి పురుగుల మందు పంపిణీ

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమం పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణకు 1 నుంచి 19 ఏళ్ళ లోపు ప్రతి ఒక్కరు అల్బెండజోల్ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తన వెంట బిల్లా వెంకట్ రెడ్డి, సర్పంచులు చందా శ్రీనివాస్, కొండ గణేష్, కాయిత రాములు, బత్తుల కొమురయ్య, సోమారపు రాజయ్య, తోంట ఓదెలు, సైదాపూర్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శిల్పారెడ్డి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. రక్తహీనత కు మూలకారణం నులిపురుగులు, వీటి నివారణ మందులను పిల్లలకు తప్పక వేయించాలని, వీటి ద్వారా పిల్లలలో రక్తహీనత తగ్గి, చురుకుగా ఉంటారని, తద్వారా చదువులో కూడా ఏకాగ్రత పెరుగుతుందని, వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల వైద్య అధికారి డాక్టర్ సౌమ్య, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్లు రేణుక, శారద, రాజేశ్వరి, సమ్మయ్య, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్ లో సీమంతాలను నిర్వహించారు. గర్భిణీలు పరిశుభ్రతతో పాటు ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

**-నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ**

అంతేకాకుండా పోతారం, ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని రాజారం, పోతారం, గొల్లపల్లె లో పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో స్థానిక ఏఎన్ఎం శైలజ రాణి ఆధ్వర్యంలో 19 ఏళ్ళ వారందరికి నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతారం అంగన్‌వాడీ టీచర్ శ్రీలత తో పాటు వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామంలో గురువారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర గాజుల ఆధ్వర్యంలో గృహ సందర్శన నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యత 6 నెలల వరకు కేవలం తల్లిపాలు అందించాలని అవగాహన కల్పించారు. 7 నెలల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఎంపిటిసి అనిత, అంగన్‌వాడీ టీచర్లు రత్నకుమారి, గంగాభవాని, ఏఎన్ఎం రమ, ఆశా వర్కర్లు సునీత పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చందా శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ వెన్నంపల్లి బిల్లా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెల్మాల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు కొండ గణేష్, కాయిత రాములు, రేగుల అశోక్, బత్తుల కొమురయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, తోంట ఓదెలు, బొంగిరి అనిల్, దూల సురేష్, గోపాగోని నవీన్, సురేష్, హరీష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నర్సింగ్, రాంమూర్తి, రమణచారి, రమేష్, మహేష్ బాబు, దొంత సురేష్, నిఖిల్, రామకృష్ణ, శ్రీ రాఘవ్, మణిదీప్, గుళ్ళ సురేష్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం 33 కెవి కొండగట్టు లైన్ లో స్పెషల్ మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున ఈనెల 4 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మల్యాల విద్యుత్ సబ్ డివిజనల్ ఏడి బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల నిర్వహణ వల్ల కొండగట్టు, తాటిపల్లి, తక్కళ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**- రామగుండం ఇంచార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ**

పాలకుర్తి, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, సీనియర్ తెలుగుదేశం నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం నియోజకవర్గంలో పాలకుర్తి మండలం తెలుగుదేశం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బసంతనగర్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల అభ్యుదయం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజక వర్గంలో తిరిగి పునర్ వైభవాన్ని తీసుకు వస్తామని ఈ సందర్భంగా సత్యనారాయణ అన్నారు. త్వరలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర నిర్వహిస్తామని పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల కమిటీ అధ్యక్షులుగా ఎర్రం అంకిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బాలసాని వెంకట్ నాని, ప్రధాన



కార్యదర్శిగా నాగుల రామచంద్ర గౌడ్, ప్రచార కార్యదర్శిగా దుర్గం సంతోష్‌లను నియమించడం జరిగింది. అలాగే కన్నాల గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎండి.జలీల్‌ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య, ప్రధాన కార్యదర్శి సంగెపు రాజు, పార్లమెంటరీ టిఎన్‌టియుసి నాయకులు తెల్లా రవీందర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి తదితరులున్నారు.

# సేవ చేయాలనే ఆలోచన ఎంతో గొప్ప విషయం

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**
**- మోరంచపల్లి వరద బాధితులకు స్పందన విద్యార్థుల చేయూత**
**- 12 క్వింటాళ్ల బియ్యం అందజేత**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

విద్యార్థి దశలోనే సేవ చేయాలనే ఆలోచన రావడం ఎంతో గొప్ప విషయమంటూ యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ విద్యార్థులను గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అభినందించారు. ఇటీవల భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి వరద బాధితులకు స్పందన మోడల్ స్కూల్ విద్యార్థులు చేయూత అందించారు. గ్రామానికి చెందిన ప్రజలు తమ బాధను తెలియజేయడంతో ఉపాధ్యాయులు ఆ విషయాన్ని విద్యార్థులకు వివరించారు. దీంతో విద్యార్థులు వారి ఇండ్ల నుంచి 10మందికి అన్నదానం అనే పదంతో ఆ గ్రామ ప్రజల కోసం 12 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. గురువారం పాఠశాలకు విద్యార్థులు తీసుకొచ్చిన బియ్యాన్ని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణు గోపాల్ చేతుల మీదుగా మోరంచపల్లి వరద బాధితుల కోసం గ్రామానికి తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ సూరం వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ సేవ మనందరి బాధ్యతని అన్నారు. ఆ బాధ్యతను విద్యార్థి దశలోనే గుర్తించి ఎంతో గొప్ప విషయమని స్పందన స్కూల్ విద్యార్థులను అభినందించారు. తనవంతు సమయంగా మోరంచపల్లి వరద బాధితుల కోసం 5వేల రూపాయలను సిఐ సూరం వేణుగోపాల్ ప్రకటించారు. పాఠశాల చేస్తున్న ఈ కార్యక్రమంలో అమెరికా నుంచి సిరికొండ రవీందర్ రెడ్డి ఒక క్వింటాల్ బియ్యాన్ని, ఎస్ఎస్‌సి 2004-05 బ్యాచ్ విద్యార్థులు 50 కిలోల బియ్యాన్ని, అలాగే రెండవ తరగతి విద్యార్థిని మహన్య 50 కిలోలు, ఎల్‌కెజీ విద్యార్థి బి.ఆరాధ్య, ఏడవ తరగతి చదువుతున్న విహారిక, ఆరవ తరగతి చదువుతున్న కార్తికేయన్ 25 కిలోలు, ఏడవ తరగతి చదువుతున్న సాచిన్, సుమిత్, అశ్విత 25 కిలోలు, 9వ తరగతి చదువుతున్న తనయ 20 కిలోలు ఇలా విద్యార్థినీ, విద్యార్థులు తమ ఇంటి ఇలా 12 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి, గ్రామానికి పంపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ధనుంజయ్, వనిత, సునీత, ఫర్హానా, రిజ్వానా, పద్మ, సునంద, సుధారాణి, నిరూప, మాధవి, అమల, సుహాసినీ, స్వచ్ఛంద సంఘాల సభ్యులు పాశం శ్రీను, ఫయాజ్, నరేష్, అఫ్జల్ తదితరులున్నారు.



# సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలు గోదావరిఖనిలో ఆగస్టు 25 నుంచి 27వరకు జరుగుతాయని, మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్ కోరారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 సివిల్ డిపార్ట్‌మెంట్ డెలిగేట్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర మహాసభల్లో భాగంగా ఈ నెల 13న ఆర్జీ 1 బ్రాంచి మహాసభ జరుగుతుందని, ఈ తరువాత గోదావరిఖనిలో కేంద్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా వచ్చే వెయ్యి మంది ప్రతినిధులకు ఆర్జీ 1 బ్రాంచి ఆతిథ్యం ఇస్తున్నందున సివిల్ డిపార్ట్‌మెంట్ యూనియన్ డెలిగేట్స్ అందరూ మహాసభల ఏర్పాట్లలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆకునూరి శంకరయ్య, గుర్రం ప్రభుదాస్, తాని రాజబాబు, బిట్ల వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, బండారి కనకయ్య, వొన్నాల లక్ష్మీనారాయణ, కుందూర్ బుచ్చయ్య, దొడ్డిపల్లి సమ్మయ్య, కె.రాజన్నతోపాటు తదితరులున్నారు.

# రుణ మాఫీ ప్రకటనపై బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు లక్ష రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు బుధవారం ప్రకటించగా, చందుర్తి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబురాలు జరిపి, ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు లక్ష రూపాయల లోపు రైతు రుణాలను తక్షణమే మాఫీ చేయాలన్న కెసిఆర్ తీసుకున్న నిర్ణయం యావత్ తెలంగాణ రైతాంగానికి గొప్ప వరమని అన్నారు. ముఖ్యంగా రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం జలాలు, నిరంతరం విద్యుత్ ఎల్లవేళలా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి పండిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ రైతు సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న రైతు బాంధవుడు కెసిఆర్ అని కొనియాడారు. శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్ సారథ్యంలో చందుర్తి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో సాగిపోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్‌లు దుమ్మ ఆనంద్, మ్యాకల పరుశ రాములు, లింగంపల్లి కరుణాకర్, రావల్లి గంగాధర్, కో ఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, మార్కెట్ డైరెక్టర్లు కొమ్ము రమేష్, పోతరాజు నరేష్, సిరికొండ మల్లయ్య, నగరం శంకర్, లకావత్ శత్రులాల్, సింగల్ విండో డైరెక్టర్ లింగాల మల్లయ్య, రవి, నాయకులు మరాలి మల్లిక్, ఈర్లపల్లి రాజు, దారం బాల్రెడ్డి, ప్రసాద్, పడిగెల శ్రీనివాస్, ఎండి.ఇస్మాయిల్, అడగట్ల నందం, మార్త గంగాధర్, శంకర్, ఆదిత్య రెడ్డి, కిరణ్, మారపాక సతీష్, గడ్డం సాయి, ఎండి.షారూఖ్, కర్ణాకర్ రావు, కోరే మల్లేశం, పోతరాజు తిరుపతి, మార్త లక్ష్మిరాజం, ముత్యాల నరేష్, కల్లెడ శంకర్, ఆకుల ఎల్లయ్య, మాదాసు స్వామి, మధు తదితరులున్నారు.




# సుందిళ్లలో సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ప్రభావిత గ్రామం సుందిళ్లలో యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 241 మందికి ఈ మెడికల్ క్యాంప్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెల్త్ ఆఫీసర్ సుమన్ తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి లక్ష్మి, కమాన్‌పూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు, వైద్యులు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ పద్మతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

# పంచాయతీ కార్మికుల వంట-వార్పు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం పంచాయతీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 29వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద వంట వార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు 19వేల రూపాయల వేతనాలను చెల్లించాలని, 10లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని, కారోబార్లను జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్, కారోబార్లు ఎన్ రెడ్డి సత్యనారాయణ, ప్రభాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు తప్పకుండా వేయించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



నులి పురుగు నివారణ కోసం విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి, అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగులతో మనిషి ఎదుగుదల ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా అల్బెండజోల్ మాత్రలు వాడాలని సూచించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొద్ద గీతారాణి, సర్పంచ్ తుంగాన్ని సమ్మయ్య యాదవ్, ఉపాధ్యాయులు భాస్కర్ రావు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# బదిలీ అయిన తహశీల్దార్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి తహశీల్దార్‌గా సంవత్సరం పాటు పని చేసిన మహ్మద్ మజీద్‌ను చందుర్తి మండల ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది గురువారం శాలువాతో సన్మానించారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ తహశీల్దార్ మజీద్ అంకిత భావంతో విధులు నిర్వహించి, మండల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లీలారాణి, ఆర్ఐ రవి, కార్యాలయ సిబ్బంది కార్తీక్, తిరుపతి, దిలీప్ కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఒక లక్ష లోపు రుణమాఫీ చేయాలని ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా వెలిచాల గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రైతులు బిఆర్ఎస్ నాయకులు పాలాబిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, రైతుబంధు జిల్లా సమితి సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, ఉపసర్పంచ్ పుదరి వెంకటేష్, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ పెరుమండ్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు వంగ వెంకటరమణ, మీస వెంకటేష్, యూత్ మండల అద్యక్షులు అరపెల్లి ప్రశాంత్, చిగుళ్ల ఐలయ్య, కల్లపెల్లి కుమార్, కాడే అజయ్, ధైవల రమణ, బొమ్మకంటి నర్సయ్య, శ్రీపురం సంజీవ్, పోతర్ల ప్రశాంత్, కట్ల అనిల్, సిరిసిల్ల సంజీవ్, ఉప్పు వెంకటేష్, మక రాజు, తమ్ముడి రాజు, యూసప్, తదితరులు పాల్గోన్నారు.

## రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మధురనగర్ గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు చిత్రపటానికి మండల టిఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో రైతు పోలంలో పాలాబిషేకం చేశారు. ఈ సందర్బంగా మాట్లా డుతూ తెలంగాణ రాష్టం వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాల ఆదుకున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల లావణ్య అంజి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మెన్ వేముల భాస్కర్, ఆత్మ చైర్మెన్ తూము మల్లారెడ్డి, చొప్పదండి నియోజకవర్గ యూత్ ఉపాధ్యాక్షులు పెంచాల చందు, నాయకులు తూము తిరుపతి, గంగాధర వేణు, మ్యాక వినోద్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రఘు, రాగుల్ల రమేష్, అంజి, రవీందర్, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## కమ్మరి కుంటను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రమాధపు అంచ్చున ఉన్న గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలోని కమ్మరి కుంటను ఇరిగేషన్ అధికారులు గురువారం పరిశీలిం చారు. ఇటీవల ఎగువన కురుసిన భారి వర్షాలకు కమ్మరి కుంట పూర్ధి స్థాయిలో నిండి కట్ట కింది అంచు భాగం నుండి నీళ్ల లీకవుతున్నాయి. కమ్మరి కుంటకు ప్రమాధము పొంచి ఉందని గమనించిన రైతులు అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డిఇ నర్సింగ్, ఎఇ తంబ్రెజ్, కమ్మరి కుంటను పరిశీలించారు. కుంటకు తాత్కలిక మరమ్మత్తులు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ సుతారి బాల్‌రాజు, వర్క్ఇన్స్‌పేక్టర్ రమేష్‌లతో పాటు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకలకపై భయందోళన చెందవద్దు

**ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వైరస్ ఇన్‌పేక్షన్ మూలంగా వ్యాపిస్తున్న కళ్లకలకపై ఎవ్వరు భయందోళన చెందవద్దని ఆస్పత్రి సూపరింటెంట్ ఎ.వి శ్రీనివాస్ తెలిపారు. కళ్లకలకపై తీసుకోవల్సిన పలు జాగ్ర త్తలపై వైద్యాధికారుతో కలిసి గురువారం గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లక్షణాలు కనిపించిన పక్షంలో కళ్లు నలపొద్దని, కళ్లపై చేతులు పెట్టకూడదని వివరించారు. శుభ్రమైన టిష్యూ కాగితం, చేతి గుడ్డతో కళ్లను తరచూ తుడుచుకోవాలని, నల్లటి అద్దాలు వాడినచో ఉపశమనం కల్గుతుందని పేర్కొన్నారు. కంటి సమస్యలు రాకుండా వైద్యులు సూచించిన యాంటిబైటిక్స్ చుక్కల మందులనే వాడాలని కోరారు. వేడిచేసి చలార్చిన నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలని, కాంటక్ట్ లెన్స్ వాడేవారు కొద్ది రోజులు వాడకూడదని అన్నారు. ఎవ్వరికైన కళ్లు ఎర్రబడిన, కళ్లు దురదగా ఉన్న ఆస్పత్రిలోని వైద్యులను సంప్రదించాలన్నారు. కళ్లకలకకు సంబంధించిన మందులు ఆస్పత్రిలో అందుబాలులో ఉన్నట్లు, ఎవ్వరు భయపడవద్దని కోరారు. సమావేశంలో వైద్యాధికారులు ఆర్‌ఎంఓ సృజన్, మెడికల్ అధికారి వంశీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజన కార్మికులను అభినందించిన సర్పంచ్

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరాంరెడ్డి మద్యాహ్న బోజన వంట కార్మికులు విద్యార్థులకు పెడుతున్న బోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వారానికి మూడు సార్లు గుడ్లు పెట్టడాన్ని మిగితా రోజులలో రాగిజావ ఇవ్వడాన్ని తెల్సుకుని వంట కార్మికులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు గ్రామానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు మెంబర్ హరీష్,ం పాల్గోన్నారు.

## నిధులు అందకున్న ప్రజల సౌకర్యం కోసం పనులు తప్పడం లేదు

**- గ్రామ సర్పంచ్ పంజాల లక్ష్మి**

గంగాధర ప్రభాతవార్త:



బారీ వర్షాల కారణంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు జాప్యం జరిగిన ప్రజల సౌకర్యం కోసం పనులు చెపట్టవల్సి వస్తుందని నాగిరెడ్డి పూర్ గ్రామ సర్పంచ్ పంజాల లక్ష్మి ఆంజనేయులు అన్నారు. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన బారీ వర్షాల కారణంగా బ్రిడ్జి వరద తాకిడికి కొట్టుకపోయిందని తెలిపారు. గత సంవత్సరం కూడా ఇలాంటి వర్షాలకు మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా అధిక వర్షాలతో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. గత నాలుగు రోజుల క్రితం అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో ప్రజా సమస్యల లో భాగంగా సౌకర్యార్థం బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మత్తు చెపట్టినట్లు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## విద్యార్థులకు నులిపురుగు నివారణ మందుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గురువారం నులిపురుగు నివారణ మందులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ మరియు ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులు అందచేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత అవశ్యకమని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. 160 మంది విద్యార్థులకు నులిపురుగు మాత్రలు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు ధర్మపురి, వాణి, విజయ, ఏఎన్ఎంలు జ్యోతి, ఆశావర్కర్ రాణిలతో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్రావు రైతు రుణమాఫీ ప్రకటిం చడంతో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో పాలాబిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి లత రాజేశం, బిఆర్ఎస్ అద్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షఫిక్ రహమన్‌పాషా, మార్కెట్ కమిటి డైరెక్టర్ దిటి మధు, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జెల శంకర్, నాయకులు కల్లెం రవీందర్ రెడ్డి, గసికంటి కుమార్, ఎలిగేటి మల్లేశం, దీకొండ రమేష్, సిరవేణి శ్రీకాంత్, బసరవేని లక్ష్మినారాయణ, ఆవుల రాజయ్య, రాజేశం, రమేష్, కనుకయ్య, మల్లేశం, తదితరులు పాల్గోన్నారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖ రావు రైతు పక్షపాతిగా ఉన్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ముఖ్య మంత్రి రైతు రుణమాఫీ ప్రకటిం చడంతో ఆయన హైద్రా బాద్‌లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావును కలిసి కృతజ్ఞతలు తెలిపి, మాట్లాడారు. రైతు రుణమాఫీతో రైతన్నలకు ఆనందం నెలకొందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణలోనే అమలౌతున్నాయని తెలిపారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ మేరకు పలువురు ఆర్యవైశ్య మహిళలు సంప్రదాయబద్ధంగా 33 రకాల తీపి పదార్థాలను తయారు చేసి అమ్మ వారికి వాయినాలుగా సమర్పించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి కరుణ కాటక్షలు తమ కుటుంబాలపై ఉండాలని వారు మొక్కుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణ మద్య ఆలయంలో పూజ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గోన్నారు.

## నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో నీటి నిల్వలు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ కొత్తూరి మహేష్ ఆద్వర్యంలో వార్డులోని పలు ప్రాంతాలలో నీటి నిల్వఉన్న సముదాయలను గుర్తించి దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. వర్షాకాలం కావడంతో ఇంటి పరిసరాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే చెన్నమనేని

**వేములవాడ, ప్రభాతవార్త :**

రైతు ఋణాలను మాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వేములవాడ నియోజకవర్గ ప్రజలందరి తరపున వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ నియోకవర్గంలో అన్ని మండలాలు, పట్టణాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజాప్రతినిధులు, సహకార మార్కెట్ కమిటీలు, రైతుబంధు సభ్యులు ప్రకటించిన రైతుల రుణమాఫీకి ధన్యవాదాలు తెలిపిపాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీళ్ల ఇచి , రైతుబంధు, ఉచిత కరెంటు, రుణమాఫీ, రైతుభీమా ఇచ్చి రైతును రాజును చేసిన రైతుపక్షపాతి సీఎం కేసీఆర్ అన్నారు. రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు 65 వేల కోట్లు రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసింది తెలంగాణ ప్రభుత్వమేనని, రైతుభీమా పథకం కోసం ఇప్పటి వరకు 5,383 కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతురుణమాఫీ కోసం కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు అత్యధికంగా 27,718 కోట్లు ఖర్చు చేసిందని ఆర్‌బిఐ తమ నివేదికలో



వెల్లడించిందని, నేటి నుండి మరో 19 వేల కోట్లు రైతు రుణమాఫీలను చేయనుందన్నారు. రైతు ఆత్మహత్యల తగ్గుదలలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.

# వక్ఫ్ భూముల పరిశీలన

**- వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కానివ్వం**

**- ముతవల్లి ఇఫ్తే ఖార్ హుస్సేన్**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం, పరిసర ప్రాంతాల్లోని వక్ఫ్ భూములను రెవెన్యూ వక్ఫ్ అధికారులు గురువారం సంయుక్తంగా పరిశీలించారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పట్టణానికి చెందిన ముతవల్లి ఇఫ్తెఖార్ హుస్సేన్ వక్ఫ్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సదరు వక్ఫ్ అధికారులు స్పందించి స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఆర్డీవో, తహసీల్దార్‌లు భూములను పరిశీలించాలని సర్వేయర్ రాజేందర్‌ను ఆదేశించారు. ముస్లిం మత పెద్దల సమక్షంలో వక్ఫ్ అధికారులు, సర్వేయర్‌లు వేములవాడ-చెక్కపల్లి రోడ్డులో 107 సర్వే నెంబర్‌లో గల భూములను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి నివేదికను త్వరలో పై అధికారులకు నివేదిస్తానని సర్వేయర్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ముతపల్లి ఇఫ్తఖార్ హుస్సేన్



మాట్లాడుతూ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని వక్ఫ్ భూములను అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, వక్ఫ్ బోర్డు సర్వేయర్ సుజాదలీఖాన్, వాజిద్, అక్బర్, ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ అర్షద్‌లతో పాటు కోఆప్షన్ సభ్యులు బాబున్, పట్టణ కమిటీ కార్యదర్శి మహమ్మద్ వలీ, పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజాద్ పాషా, షేక్ యుసుఫ్, వకీల్, రాహిల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై జిల్లెల్లలో సంబరాలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీపై ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటాలకు బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్ల మధు మాట్లాడుతూ రైతుల కోసం రుణమాఫీపై ప్రకటన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుబాంధవుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఎంపిటిసి వెంకట్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్‌రెడ్డి, నాయకులు రాజురెడ్డి, తిరుపతిరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అఫ్రోజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష రూపాయల ఎల్‌ఓసి అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు దేవయ్య, తండ్రి మల్లయ్యకు నరాల బలహీనతతో ఆరోగ్యం బాగా లేనందున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్‌వోసిని మంత్రి కేటిఆర్ మంజూరు చేయగా సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితుని తరపున మంత్రి కేటిఆర్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, వార్డు సభ్యులు దుబ్బాక లత, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డిలు ఉన్నారు.



# జాతీయ కుంగ్‌ఫూ కరాటేలో వేములవాడ విద్యార్థుల ప్రతిభ

**వేములవాడ, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో నిర్వహించిన కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో వేములవాడ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 11వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టయిల్ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మాస్టర్ గగ్గురి దివ్య ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని అత్యంత మంచి ప్రతిభ కనబరిచారు. టోర్నమెంట్లో 16 మంది విద్యార్థులు పాల్గొనగా పది మంది విద్యార్థులకు మెడల్స్ రావడం అభినందనీయం. సీనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో అర్ణవ్, విఘ్నేష్, అర్ణవ్ తకూర్‌లు ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్‌ను అలాగే గర్ల్ ్స జూనియర్ విభాగంలో ్రసన్న దివ్తఈయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించారు. కలర్ బెల్ట్స్ విభాగంలో ఆయన్ష, మనోసాయిమిత్ర, సిధాంత్, సుదీష్ణ, సిల్వర్ మెడల్స్‌ను బాలికల జూనియర్ విభాగంలో ఐశ్వర్య, మన్విత ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన వారిని ప్రధానోపాధ్యాయులు, గ్రాండ్ మాస్టర్ అమిత్, శ్రీనివాస్ మాస్టర్స్, పుర ప్రముఖులు అభినందించారు.

# 23 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్న ఖైదీని పట్టుకున్న రూరల్ పోలీసులు

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** గత 23 సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్న ఖైదీని వేములవాడ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీఎస్పీ నా ెగ ం ద్ చా రి పరనయవేక్షణలో సిఐ



కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ లాక్పతి, సిబ్బంది సంపత్, శ్రీనివాస్, ఎల్లాగౌడ్, అంజయ్యతో ఒక స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేసి వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లికి చెందిన సంద్రగిరి లింగయ్య అనే వ్యక్తి భారనయను హత్యచేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ 2000 సంవత్సరంలో పెరోల్ మీద జైలు నుండి వచ్చి 23 ఏళ్లగా తప్పించుకు తిరుగుతున్న సంద్రగిరి లింగయ్యను ఆధునిక సాంకేతికత ఆధారంగా ఎల్లారెడ్డిపేట మండలంలో పట్టుకొని వరంగల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.




# రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్స్‌లర్ గోపాల్‌రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందించారు.

# హనుమాన్ ఆలయంలో చోరీ

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రం ఉమ్మడి మానాల పరిధిలోని గైదిగుట్ట హనుమాన్ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం రోజున పూజారి గుడికివ ఎల్లి పూజలు నిర్వహించి వచ్చే సమయంలో హుండీ ఉందని, తిరిగి గురువారం ఉదయం గుడికి వెళ్లగా తలుపులు



తెరిచి ఉండడంతో లోపలకి వెళ్లి పరిశీలించగా హుండీ కనిపించలేదని, ఎవరో గుర్తుతెలియని దుండగులు చోరీచేసినట్లు పూజారి తెలిపాడు. సుమారు పదివేల రూపాయలతో అట్టి హుండీ చేయించడం జరిగిందని ఇట్టి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

**- ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య**

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చి దేశానికే దిక్సూచిగా నిలిచారని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య అన్నారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దెగావత్ తిరుపతి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్యలు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని, ఎన్ని కష్టాలు వచ్చినా రైతులకు అమలుపరిచిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. గ్రామ రైతులు, ప్రజల తరపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, కొమిరె శంకర్, మంచె రాజేశం, చెప్యాల గణేష్, సుందర్ నాయక్, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, దాసరి గంగరాజం, అంబటి రాములు, తలారి నర్సయ్య, దుబ్బ రవి, గొల్లెం నర్సింగ్, మోతె నర్సయ్య, లక్కాకుల రమేష్, పూదరి శ్రీనివాస్, గడ్డం మహేందర్, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, నరేష్, మల్లేశం, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన రూరల్ డిప్యూటీ ఎమ్మార్వో

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

వేములవాడ డివిజన్ ఆర్డీవో మధుసూదన్‌ను రూరల్ మండల డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సాంఘిక గురుకుల పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని గురుకుల సెక్రటరీ నవీన్ నికోలాస్‌ను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ హైదరాబాద్‌లో గురుకుల కార్యాలయంలో కలిసి వినతి అందజేశారు. గురుకుల పాఠశాలలో సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వాటర్‌తోపాటు పూర్తి స్థాయిలో అధ్యాపకులను నియమించాలని, రామగుండం హాస్టల్‌కు రోడ్డు, మిషన్ భగీరథ వాటర్, పవర్ సదుపాయాలు



కల్పించాలని ఈ వినతి ద్వారా కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మంథని వార్త

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల అంగడి బజార్,హిమ్మత్ రావుపేట ,నాచుపల్లి, న ామిలికొండ గ్రామాలలో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు.19 వేల కోట్లు విడుదల చేసి రూ.30 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు.సిఎం కెసిఆర్ రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని,రైతుబంధు,రైతు రుణమాఫీ,రైతుభీమా,ఉచిత విద్యుత్,పంట కొనుగోలు తదితర సంక్షేమ పథకాలతో రైతులకు,వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించారన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పోనుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని



రాజనర్సింగరావు,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఉట్కూరి మల్లారెడ్డి,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు రాజేశం,కొడిమ్యాల ఎంపిటిసి సామల లక్ష్మణ్,సర్పంచులు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని చంపిన కొడుకు అరెస్టు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



భూమిని తన పేరిట చేయడంలేదని కన్నతల్లిని హతమార్చిన కసాయి కొడుకును ఎల్ఎండీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు.ఈ మేరకు తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఇంద్రసేనారెడ్డి వివరాలు వెల్లడించారు.తిమ్మాపూర్ మండలం రేణికుంటకు చెందిన తమ్మనవేణి కనకమ్మ(60)ను 20 సంవత్సరాల క్రితం భర్త వదిలి వెళ్లడంతో కుటుంబ బాధ్యతలను తనే మోస్తూ వస్తున్నది.ఆమె పేరిట ఉన్న1.20 గుంటల భూమిని ఆమె కొడుకు పేరిట రిజిస్ట్రేషన్ చేయించింది.గోపాల్‌పూర్‌లో ఉన్న రెండు ఎకరాల భూమినితన పేరిట పట్టా చేయాలని ఆమె కొడుకు వినోద్ కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తున్నాడు.ఇందుకు కనకవ్వ ఒప్పుకోవడం లేదు.ఈ క్రమంలో తల్లిని తన ఇంటినుంచి వెళ్లగొట్టాడు.ఆభూమి అక్క చెల్లెళ్ళు కాజేస్తారనే ఉద్దేశ్యంతో గోపాల్‌పూర్‌లోని భూమిలో కనకమ్మ వ్యవసాయ పనులు చేస్తుండగా బుధవారం అక్కడకు వెళ్లిన వినోద్ తల్లితో గొడవపడ్డాడు.ఈ సమయంలో ఆగ్రహంతో పారతో తల్లి తలపై కొట్టాడు.దీంతో ఆమె అక్కడే కుప్పకూలి మృతిచెందిందన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వినోద్‌ను రేణికుంటలో గురువారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు.ద్విచక్రవాహనం,హత్యచేయడానికి ఉపయోగించి ఒక పారను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎల్ యం డీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నియంత్రణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూపరాణి,ఎఎన్ఎం లావణ్య,ఆశ వర్కర్ రజిత,అంగన్వాడీ టీచర్ శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేసి రోగనిరోధక శక్తి పెంపొందిస్తుందని అంగన్వాడీ సూపర్వైజర్ ఎల్.రాణి అన్నారు.జగిత్యాల పట్టణంలోని అర్బన్-1,అరవిందనగర్-2,చిలుకవాడ-2,గంజ్ స్ట్రీట్,శివ వీధి-ధోబివాడ,కృష్ణానగర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సాముహిక శ్రీమంతాలు,3 సంవత్సరాల పిల్లలకు అక్షరభ్యాసం,6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రసన్న,గృహ సందర్శన ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్.రాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించడం ద్వారా మొదటి టీకా ప్రారంభం అవుతుందన్నారు.ఆరునెలలు వచ్చేవరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు.పాలిచ్చే తల్లులు కూడా రక్తహీనత బారిన పడకుండా అధికంగా బరువు పెరగకుండా ఉంటారని,పిల్లలకు పాలిచ్చిన వారిలో రొమ్ము క్యాన్సర్ల ముప్పు,డిప్రెషన్ సమస్య తగ్గుతుందన్నారు.పాలు ఇవ్వడం వలన పిల్లలకే కాకుండా తల్లులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,మెడికల్ ఆఫీసర్ శ్వేత నందిని,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు,ఎఎన్ఎం,తల్లులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం టిఆర్టీయు తోనే సాధ్యం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



పిఆర్టీయుటిఎస్ సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా గురువారం జగిత్యాల అర్బన్ మండలంలో సభ్యత్వ నమోదును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ,త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించబడుతాయని,ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ బిల్లు సమస్యను పరిష్కారిస్తామని,2003 డిఎస్సీ వాళ్లకు ఈనెల 31లోపు పాత పెన్షన్ తీసుకొస్తామని అన్ని ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే విధంగా హెల్త్ కార్డ్స్‌ను తీసుకొస్తామని,త్వరలో పిఆర్సీ కమిషన్ వేయించి ఐఆర్ ఇప్పించే విధంగా రాష్ట్ర సంఘం ప్రయత్నం చేస్తుందని అలాగే కెజిబివి ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్ ఇప్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయుఎస్ జగిత్యాల అర్బన్ మండల శాఖ అధ్యక్షులు అబ్దుల్ బాసిత్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూటూరి మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలివాల సత్యరాజ్,మండల కార్యదర్శి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో హోమ్‌గార్డులు చాలి చాలని జీతాలతో ఉద్యోగ భద్రత కరువై ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం భద్రత కల్పించాలని తెలంగాణ హోమ్ గార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్తయ్య కోరారు.గురువారం ఉదయం మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సత్తయ్య ఆధ్వర్యంలో హోమ్‌గార్డ్లు కలిసి వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం హోంగార్డ్లు ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారన్నారు.అలాగే భక్త రామదాసు ప్రాజెక్టు,అసెంబ్లీలో,బిఆర్ఎస్ భవన నిర్మాణ సమయాల్లో పోలీసు శాఖ అధికారులతో నిర్వహించిన సమయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ పర్మినెంట్ విషయాన్ని మాట్లాడారన్నారు.రెగ్యులర్ పోలీసులతో సమానంగా ప్రజా రక్షణ కోసం పాటుపడుతున్న మా శ్రమను గుర్తించి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగ భద్రతపై ఒక ప్రకటన వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలంగాణ హోమ్‌గార్డ్లు వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్తయ్య కోరారు.ఆయన వెంట హోమ్‌గార్డులు లక్ష్మీనారాయణతో పాటు పలువురు ఉన్నారు.

## బొగ్గు బాయి పట్టిన ఆ ఐదుగురు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ సంస్థ రామగుండం వన్ డివిజన్‌లో 11వ గనిపై ఆ ఐదుగురు ఎమ్మెల్యే ఆశావాహులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి సిఎంగా గెలిపించాలని కోరారు. రామగుండం బిఆర్ఎస్ పార్టీలో మా ఐదుగురులో ఎవరో ఒకరికి పార్టీ టికెట్ వస్తుందని, కారు గుర్తుకే ఓటు వేయాలని కార్మికులను కోరారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్-బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు మిరా ్యల రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కందుల సంధ్యారాణి, కొంకటి లక్ష్మీనారాయణ, బయ్యపు మనోహర్ రెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా చొరవ చూపాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న 569 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా చొరవ చూపాలని తెలంగాణ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్‌కు తెలంగాణ ఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరం జగదీశ్వర్‌కు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ ముజీబ్‌కు మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో బండారి రవి, రాపోలు శశి కుమార్, కొంకటి వెంకటేష్, బోద కనకయ్య, వావిలాల అశోక్, ఏల్పుల రాయమల్లు, ఆదెపు శ్రీనివాస్, ఎండి.ఈసబ్, మంద రాములు, రేపల సారయ్య, రొడ్డ రాజేందర్, సిహెచ్.రూప, దుప్పటి పద్మ, కొమ్ము రాజుల గౌరులక్ష్మి, ముంతాజ్ బేగం, ఈ.నర్సయ్య, బండారి శ్రీనివాస్ తదితరులున్నారు.

## సిఎం కెసిఆర్,మంత్రి ఈశ్వర్,ఎంపి వెంకటేష్‌నేతల చిత్రపటానికి పాలాభిషేకం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక వద్ద సిఎం కెసిఆర్,ఎంపి వెంకటేష్ నేత,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనాతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైనప్పటికీ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమానిటైజేషన్ ద్వారా వ్యాపారాలు అధోగతి పాలై ఆర్థికంగా చితికిలా పడినా,కేంద్రం ఇవ్వాల్సిన ఫండ్ ఇవ్వకున్నా,ఇబ్బందులకు గురిచేసినా కూడా మాటతప్పకుండా సిఎం కెసిఆర్ రైతులకు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని ఆదేశించారని,దేశ్కి నేత మన సిఎం కెసిఆర్ కొనియాడారు.సిఎం కెసిఆర్ రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని,రైతుబంధు,రైతు రుణమాఫీ,రైతుభీమా,ఉచిత విద్యుత్,పంట కొనుగోలు తదితర సంక్షేమ పథకాలతో రైతులకు,వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గోస్కుల జలేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,పార్టీ అధ్యక్షుడు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు పడాల జలేంధర్,యూత్ అధ్యక్షుడు చెవుల రవీంధర్,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కిష్టంపేట రామ్‌చందర్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో తల్లిపాల వారోత్సవాలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం 1వ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ వుటుకూరి రమాదేవి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలని,వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,రోగ నిరోధక వ్యవస్థ మెరుగుపడుతుందని,సులువుగా జీర్ణం అవుతాయని,బ్రెయిన్ డెవలప్మెంట్ ఉంటుందని,ఎలాంటి జబ్బులు రావని తెలిపారు.ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని,సీజనల్ వ్యాధులు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను గూర్చి తల్లులకు వివరించారు.అనంతరం నులిపురుగుల టాబ్లెట్స్ అంగన్వాడీ పిల్లలకు వేయడం జరిగింది.ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వుటుకూరి రమాదేవి,పులి జలజ,సింగిరెడ్డి రమ,అనుమండ్ల స్వప్న,ఎఎన్ఎం బుజ్జమ్మ,ఆశా కార్యక ర్తలు,గర్భవతులు,బాలింతలు,తల్లులు,పిల్లలు,పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

**జగిత్యాల,ప్రభాతవార్త :**

బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం అని,తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,బిడ్డకు తొలి రక్షణ తల్లిపాలేనని అంగన్వాడీ సూపర్వైజర్ స్వరూప తెలిపారు.గురువారం జగిత్యాల అర్బన్ 3వ సెక్టార్ పరిదిలోని ఉస్మాన్ పురా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా సెంటర్ పరిధిలోని గర్భిణీ బాలింతలకు ముర్రుపాల ప్రాముఖ్యత పైన అవగాహన కల్పించారు.ఈ వేడుకల్లో భాగంగా సీమంతం,అన్నప్రాసన్న,అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని,రోగ నిరోధక శక్తిని ఇచ్చే ముర్రిపాలను బిడ్డకు ఆరునెలలు వచ్చే వరకు ఇవ్వాలన్నారు.బిడ్డ భవిష్యత్తు ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రిజ్వానబేగం,షాహిన్,జె.తిరుమల దేవి,టీ.శ్రీధేవి,ఎం.విజయ లక్ష్మి,సిఎచ్ వంశీప్రియ,సూపర్వైజర్ స్వరూపరాణి,తల్లులు,సెంటర్ పరిధి,వార్డులోని మహిళలు పాల్గొన్నారు.



### బీరయ్య గుడి అంగన్వాడీ కేంద్రంలో.....

తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా బీరయ్య గుడి అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భవతులు,బాలింతలు,తల్లులకు ముర్రిపాల విశిష్టత గురించి అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఆరు నెలలు తప్పనిసరి తల్లి పాలే బిడ్డకు ఇవ్వాలనని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి,సూపర్వైజర్ స్వరూప,అంగన్వాడీ టీచర్స్ ఎ.మాధవి,రజిత,సుజాత,పద్మ,ఎఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల రుణమాఫీతో.. పాలాభిషేకాలతో పరవళ్లు తొక్కిన గ్రామాలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయడంతో కృతజ్ఞతగా, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి గ్రామాగ్రామాన పాలాభిషేకాలతో పరవళ్లు తొక్కాయి. రైతులకు లక్ష రూపాయలలోపు ఉన్న రుణాలను కేసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చడంలో ఆలస్యం జరిగినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం కట్టుబడి రైతాంగానికి రుణమాఫీ చేసిందని ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాంలు అన్నారు. వారి ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంట మండలాలలో పెద్ద ఎత్తున క్షీరాభిషేకాలలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వంగా 2014 నుండి ఇప్పటి వరకు రైతుల శ్రేయస్సే, రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సుగా పాలన సాగుతూ వచ్చిందని రమేష్ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేయడం దేశ



చరిత్రలో ఒక అధ్యాయనం అని ఆయన కొనియాడారు. కమాలాపూర్ మండలంలో రైతులు ఎడ్లబండి కట్టి కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వీణవంక, ఇల్ల ందకుంట మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎక్కటి సంజీవరెడ్డితో పాటు మాడ సహదేవరెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకాలు నిర్వహించారు. చెల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నేత పంజాల సదానందం ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో రైతులు, రైతాంగం రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పాలాభిషేకాలతో పండుగ వాతవారణం నెలకొల్పారు.

## గంగిరెడ్డుకు పంచాయతీ కార్మికుల వినతి

## 29 రోజులకు చేరిన నిరవధిక సమ్మె

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ పంచాయతీ కార్మికులు గురువారం గంగిరెడ్డుకు వినతిపత్రం అందచేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు గంగిరెడ్డుకు వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తంచేశారు. 29 రోజులుగా కార్మికులు సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం తమకేమి పట్లనట్లుగా వ్యవహారిండంపై కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘ నాయకులు షాదుల్, అక్కల అంజయ్య, బరిగేల బిక్షపతి, పండుగ సత్యనారాయణ, జంగం భాస్కర్‌లతో పాటు టేకుమల్ల చిన్న, ఎర్రోళ్ల సకులవ్వ, ఎల్లవ్వ, రాజవ్వ, ప్రేమలతలతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## గొల్లపల్లి మండల మున్నూరుకాపు యువజన విభాగ అధ్యక్షునిగా అవారి చందు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల మున్నూరుకాపు యువజన విభాగ మండల అధ్యక్షునిగా మల్లన్నపేట్ గ్రామానికి చెందిన అవారి చందుని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అవారి చందు మాట్లాడుతూ మున్నూరుకాపు యువజన విభాగ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్‌కు,మండల అధ్యక్షుల చెవుల రవీంధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## జైసెట్టి రమణయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ గురువు జైసెట్టి రమణయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లో యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## సీనియర్ సిటిజన్స్ ఎన్నికలు ఏకగ్రీవం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల పట్టణ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.గురువారం జగిత్యాల పట్టణంలోని అరవింద్‌నగర్‌లో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథంల పర్యవేక్షణలో ఎన్నికల అధికారి బొల్లం విజయ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది పోతంశెట్టి సతీష్‌రాజు,కార్యదర్శిగా మానాల కిషన్,కోశాధికారిగా నారాయణ,ఉపాధ్యాక్షులుగా సయ్యద్ యూసుఫ్,పి. మనోహర్‌రావు,సంయుక్త కార్యదర్శులుగా ఎండి ఎక్బాల్,నారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వెంకట్‌రెడ్డి,శంకర్,కార్యవర్గ సభ్యులుగా కొండాపూర్ యాకూబ్,ఏ.గంగారాం,రాంచంద్రం,విజయలక్ష్మిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికయిన కార్యవర్గ ప్రతినిధులను మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ కౌన్సిలర్స్ ఫోరం అధ్యక్షుడు పంబాల రాంకుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు కూసరి అనిల్‌కుమార్,టిబిసి రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,సీనియర్ సిటిజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,తదితరులు ఘనంగా సన్మానించారు.

## కెసిఆర్ కెటిఆర్ చిత్రపటాలకు క్షిరాభిషేకం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్ర పటాలకు క్షిరాభిషేకం నిర్వహించారు. రైతు బాంధవుడు, రైతుల పక్షపాతి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపిపి వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, రైతుబంధు సమితి కో-ఆర్డీనేటర్ బాలకిషన్‌రావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల రిజర్వేషన్ల కేటాయింపు





**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమీషనర్,హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు రిజర్వేషన్ల కేటాయింపులో భాగంగా ఎ-4 మద్యం దుకాణాల కేటాయింపులో ఎస్సీ,గౌడ కులస్తులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా(22) మద్యం దుకాణాలకు డ్రా తీయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మద్యం పాలసీ 2023-25కి సంబంధించి ఎ-4 మద్యం దుకాణాల కేటాయింపులో భాగంగా,కమిటీ సభ్యుల సమక్షంలో డ్రా తీయడం జరిగిందని,ఈ డ్రాలో మద్యం దుకాణాలు గౌడ్ కులస్తులకు/ఎస్సీ కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలిపారు.మొత్తం (22) మద్యం దుకాణాలు గౌడ్,ఎస్సీ వారికి కేటాయించగా,మిగిలిన (49) మద్యం దుకాణాలు జనరల్ విభాగంలో అందరికీ కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ డ్రా ప్రక్రియలో జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీధర్,డిపిఈవో జగిత్యాల డి.జనార్ధన్ డిటిడివో జగిత్యాల సాయిబాబా డిబిసిడబ్ల్యూఓ జగిత్యాల కో.రాజ్‌కుమార్, డిఎస్సీడివో, జగిత్యాల, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం అసెంబ్లీలో కలిశారు. రైతుల రుణమాఫీ చేయడం, టిఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించినందుకు గాను సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్వాసితులకు చట్టప్రకారం రావాల్సిన ప్రయోజనాలు అందిస్తాం

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**వేములవాడ, ప్రభాతవార్త :** నిర్వాసితులకు చట్టప్రకారం రావాల్సిన ప్రయోజనాలు అందిస్తామని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని నాంపల్లిలో రైల్వే భూసేకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న 21 మంది నిర్వాసితులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వారికి ఆర్అండ్ఆర్ పునరావాస ప్యాకేజీ ప్రపోజల్ సిద్ధం చేసేందుకు వీలుగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ గురువారం నాంపల్లిలో పర్యటించారు. నిర్వాసితులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో నష్టతీవ్రతను పరిశీలించారు. నిర్వాసితులకు చట్టప్రకారం రావాల్సిన ప్రయోజనాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట సిరిసిల్ల ఆర్డీవో ఎన్ ఆనంద్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ ఉన్నారు.

# జర్నలిస్టుల సంఘ భవనానికి స్థలం కేటాయించడం హర్షణీయం

**- కరీంనగర్‌లో జర్నలిస్టుల సంబరాలు**

**- తెలంగాణ చౌక్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్ల పంపిణీ**

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బోనాల మల్లికార్జున్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన జర్నలిస్టుల సంఘ భవనానికి హైదరాబాద్ మహా నగరంలో స్థలాన్ని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బోనాల మల్లికార్జున్ తెలిపారు. జర్నలిస్టుల భవనానికి స్థలం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జర్నలిస్టులు కరీంనగర్‌లోని స్థానిక తెలంగాణ చౌక్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోనాల మల్లికార్జున్ మట్లాడుతూ.. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అంటూ రెండు దశాబ్దాలుగా పని చేస్తున్న జర్నలిస్టు యూనిఇయన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(టీయూడబ్ల్యూజే) సొంత భవనం కోసం హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో రెండు వేల చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేయడం తెలంగాణ జర్నలిస్టులకు గర్వకారణం అన్నారు. జర్నలిస్టుల పక్షపాతిగా మరోసారి నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల తిరుమల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల హృషికేష్, రాష్ట్ర నాయకులు రావుల సత్యనారాయణ, అట్టెపల్లి శ్రీనివాస్, అజయ్, తోట శ్రీకాంత్, జన్నారం శ్రీనివాస్, సహోధర్‌రెడ్డి, బెడిగల సతీష్, వీడియో జర్నలిస్టు నాయకులు సలీం, సంపత్, రాజేందర్, నరేష్, ఫోటో జర్నలిస్టు నాయకులు బాలకిషన్‌రావు, మాటూరి రంజిత్, టౌన్ రిపోర్టర్లు వేణు, రాంప్రసాద్, కిరణ్, ప్రశాంత్, సదానందం, చిన్న పత్రికల సంఘం నాయకులు బిజిగిరి నవీన్, ఆడేపు సంపత్, కొలగానీ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను వేయించాలి





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని శర్మానగర్ మహాత్మ జ్యోతి బా పూలే బాలికల వసతి గృహం నందు ఆల్బెండజోల్ మాత్రను జిల్లా కలెక్టర్ పిల్లలకు వేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, ఇవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి నెలల్లో గుడ్లు, లార్వాలుగా వృద్ధి చెందుతాయని, వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం లాంటి ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. తల్లిదండ్రులు నులి పురుగుల నిర్మూలనకు తమ 1-19 సంవత్సరాలలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను వేయించాలని తెలిపారు. నులి పురుగులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కలుషిత ఆహారం తినకూడదని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ప్రఫుల్ దేశాయ్, డాక్టర్ జువేరియా, డీప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సాజీదా, డీఐఓ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జనార్ధన్‌రావు, డాక్టర్ సల్మా, కార్పొరేటర్ మెండే శ్రీలత చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఏ.పుష్పా, డిపిహెచ్ఎన్ఓ, బి.కైక, హెచ్ఈ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ కాల్పుల కేసులో ప్రధాన నిందితుని అరెస్ట్




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మానకొండూరూ మండల కేంద్రంలో జరిగిన తుపాకీ పేలుడు సంఘటనలో ప్రధాన నిందితుడిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ సంఘటనలో మరో నిందితుడిని గతంలోనే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. గోదావరిఖనిలోని జీఎం కాలనీకి చెందిన వీణవంక సాయితేజ చెల్లెలు ఆత్మహత్య చేసుకుని మరణించడానికి మానకొండూరుకు చెందిన భాషబోయిన అరుణ్ ప్రధాన కారకుండంటూ మనసులో కక్షపెంచుకుని తన స్నేహితులయిన మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన కందుల ప్రదీప్, అలియాస్ చంటి, ఆర్య భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన పాల మల్లేశంలతో కలిసి గత ఏప్రిల్ 19న హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై మానకొండూరుకు వచ్చి అదేరోజు రాత్రి 10 గంటల ప్రాంతంలో భాషబోయిన అరుణ్‌పై, గతంలో ఢిల్లీలో అక్రమంగా కొనుగోలు చేసిన నాటు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ దాడిలో నాటు తుపాకీ పెలకపోవడంతో భాషబోయిన అరుణ్ ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటనలో నిందితుడు పాల మల్లేశంను గతంలోనే అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో ప్రధాన ఇందితుడైన వీణవంక సాయితేజ పై హైదరాబాద్ నగరంలోని అల్వాల్, నల్లకుంట మంచిర్యాల జిల్లా జైపూర్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పోలీస్ స్టేషన్‌లలో మత్తు, మాదక పదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన పలు కేసులు నమోదయ్యె ఉన్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన వీణవంక సాయితేజ కదలికలపై నిఘా ఉంచి పక్కా సమాచారంతో గురువారం మానకొండూరు ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ ప్రాంతంలో పట్టుకోవడం జరిగింది. ఈ సంఘటనలో ఒక నాటు తుపాకీ, రెండు తూటాలను స్వాధీన పరుచుకోవడం జరిగింది. సంచలనం సృష్టించిన ఈ సంఘటనలో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన మానకొండూర్ ఇన్‌స్పెక్టర్, సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అభినందించారు.